Disclaimer:- In case of any discrepancy between the translated version of the draft notification and the Draft Notification (English version), published vide S.O.1199(E) dated the 23rd March, 2020 in the official gazette on 11th April,2020, the provisions contained in the English version,published vide S.O 1199(E) dated 23rd March, 2020 shall prevail.

**(భారతీయ రాజపత్రంలో ప్రచురణకోసం, అసాధారణం, విభాగం –II, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (ii))**

**పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ**

**న్యూఢిల్లీ, ---మార్చి, 2020**

**ప్రకటన**

ఎస్.ఓ. పర్యావరణ(పరిరక్షణ) చట్టం, 1986 (1986 లో నం. 29) లోని సబ్ సెక్షన్ (1) మరియు 3 వ సెక్షను లోని 2వ సబ్ సెక్షను లోని క్లాజ్ (v) ద్వారా సంక్రమించిన అధికారం ద్వారా కేంద్ర ప్రభుత్వం దిగువ ప్రకటన ప్రతిపాదిస్తున్నది. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ప్రస్తుతం అమలులో ఉన్న పరిమిత సామర్థ్యాలు కలిగిన కొన్ని ప్రాజెక్టుల నిర్వహణ లేక విస్తరణ లేక ఆధునికీకరణ విషయంలో నియమాలు నిషేధాలు విధించడంతో పాటు పర్యావరణ ప్రభావాల మదింపు ప్రకటన వైడ్ 2006, సెప్టెంబరు 14 వ తేదీన ఎస్.ఓ. 1533 మరియు అనంతర సవరణలు, పర్యావరణ (పరిరక్షణ) చట్టాలు, 1986 యొక్క నిబంధన-5 లోని ఉపనిబంధన (3) ని అనుసరించి అవసరమైన ప్రకటన, దీనివల్ల ప్రభావితులయ్యే ప్రజల సమాచారంకోసం ఇక్కడ ప్రచురించబడుతున్నది. ఈ ముసాయిదా ప్రకటన కలిగిన రాజపత్రప్రతులు ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తేదీనుండి అరవై రోజుల తరువాత మాత్రమే అమలులోకి వస్తుందని తెలియజేయడమైనది.

ఈ ముసాయిదా ప్రకటనలోని ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సూచనలు చేయాలనే ఆసక్తి కలిగినవారు ఎవరైనా కేంద్ర ప్రభుత్వ పరిశీలనకోసం గడువులోపుగా లిఖితపూర్వకంగా కార్యదర్శి, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, ఇందిరా పర్యావరణ్ భవన్, జోర్ బాగ్ రోడ్, అలిగంజ్, **న్యూఢిల్లీ** – 110 003 లేక eia2020-moefcc@gov.in అనే చిరునామాకు పంపాలి.

**ముసాయిదా ప్రకటన**

కనుక ఆయా అధికార పరిధులను అనుసరించి భారత ప్రభుత్వపు మంత్రిత్వశాఖనుంచిగానీ లేక రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు సంఘంనుంచిగానీ లేక జిల్లాస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు సంఘంనుంచిగానీ 'ఇఐఏ ప్రకటన, 2006' లోని నిబంధనలను, వాటి సవరణలను అనుసరించి ముందస్తు పర్యావరణ అనుమతులు లేనివాటికోసం భారత ప్రభుత్వం పూర్వపు పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ వారి ప్రకటన సంఖ్య ఎస్.ఓ. 1533 (ఇ), తేదీ 14 సెప్టెంబర్, 2006 ( ఇకపై 'ఇఐఏ ప్రకటన 2006' అని పిలువబడుతుంది) ద్వారా కేంద్ర ప్రభుత్వం 'ఇఐఏ నోటిఫికేషను 2006' జాబితాలో ఉండి దేశంలో ఎక్కడైనా పరిమిత సామర్థ్యం కలిగి ప్రస్తుతం అమలులో ఉన్న కొన్ని ప్రాజెక్టుల నిర్వహణ, విస్తరణ, ఆధునికీకరణ గురించి నియమాలు మరియు మార్గదర్శకాలు వెలువరించింది.

కాబట్టి విధాన క్రమబద్ధీకరణకోసం, వికేంద్రీకరణకోసం మరియు న్యాయస్థానాలు, జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలుపరచడంకోసం కాలానుగుణంగా 'ఇఐఏ ప్రకటన, 2006' కు అనేక సవరణలు వెలువడ్డాయి. కనుక ప్రణాళిక స్థాయినుంచే ముందస్తు పర్యావరణ అనుమతులు అవసరమైన ప్రతిపాదిత ప్రాజెక్టులకు సంబంధించిన పర్యావరణ ప్రభావాలను, రక్షణలను అంచనా వేయడంలో 'ఇఐఏ ప్రకటన, 2006' ఎంతో ఉపకరించినప్పటికీ కేంద్రప్రభుత్వం ఆన్

లైన్ వ్యవస్థ  అమలుచేయడం, మరింత ప్రాతినిధ్యం, హేతుబద్ధీకరణ, ప్రామాణీకరణ మొదలైన అంశాలతో ఈ విధానాన్ని మరింత పారదర్శకంగానూ ప్రయోజనకారిగానూ మార్చదలచింది.

కనుక నియమ అతిక్రమణల సమీక్షకోసం ఆరు నెలల కాలావధిని విధిస్తూ కేంద్ర మంత్రిత్వశాఖ ఎస్.ఓ.804(ఇ), తేదీ 14 మార్చి, 2017 అనే సంఖ్యతో ఒక ప్రకటన విడుదలచేసింది. ముందస్తు పర్యావరణ అనుమతులు లేకుండా నిర్మాణం ప్రారంభించిన లేక విస్తరణ, ఆధునికీకరణ చేపట్టిన లేక ఉత్పత్తిమిశ్రిత ప్రాజెక్టుల నియమ అతిక్రమణలను ఈ ప్రకటన నిర్వచించింది.

ఏమైనప్పటికీ భవిష్యత్తులో పునరావృతమయ్యే ఇటువంటి అతిక్రమణలు నియంత్రణ సంఘం వారు నిర్వహించే సమీక్షలు, పర్యవేక్షణలు, విచారణలలో బయటపడతాయి. అందువల్ల పర్యావరణానికి తీవ్రనష్టం కలిగించే ఇటువంటి ప్రాజెక్టులకు  నియంత్రణ, పర్యవేక్షణ లేకపోవడం శ్రేయస్కరం కాదని తలచి  పర్యావరణహితంకోసం సాధ్యమైనంత త్వరగా అతిక్రమణ  ప్రాజెక్టుల నియంత్రణకు విధివిధానాలు రూపొందించడం ఆవశ్యకమని కేంద్ర మంత్రిత్వశాఖ భావించింది.
ఇంకా హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ వర్సెస్  భారత ప్రభుత్వం, ఇతర విషయాలలో జరిగిన వాదనలలో మాననీయ ఝార్ఖండ్ ఉన్నత న్యాయస్థానంవారు 28 నవంబరు, 2014 వ తేదీన డబ్ల్యు.పి.(సి) సం. 2364 ఆఫ్ 2014 తో జారీచేసిన ఆదేశాలలో పర్యావరణ అనుమతుల నియమాల ప్రతిపాదనలలోని ప్రయోజనాలను పరిశీలించాలనీ, పర్యావరణ చట్టాల ఉల్లంఘన ఆరోపణలపై తగిన చర్యలకు స్వతంత్రంగా ఎటువంటి ప్రతిపాదనలైనా చేయవచ్చని సూచించారు.

అంతేకాక అసలు దరఖాస్తు(ఓ.ఏ.) సంఖ్య 837/2018 తో  సందీప్ మిత్తల్ మరియు  పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు లు & ఓఆర్ఎస్ ల మధ్య జరిగిన వాదనలో కేంద్ర మంత్రిత్వశాఖ ముందస్తు పర్యావరణ అనుమతులను అమలుపరచడంలో పర్యవేక్షక  యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని మాననీయ జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచించింది.

అందువల్ల ఇప్పటికే అమలుచేసిన, అమలుచేయరాదని నిర్ణయించిన అంశాల విషయంలో తప్ప ప్రకటన సంఖ్య ఎస్.ఓ.1533 (E), తేదీ 14 సెప్టెంబర్, 2006 - సంబంధిత అనంతర సవరణ ప్రకటన సంఖ్యలు ఎస్.ఓ. 190(E), తేదీ 20 జనవరి, 2016; ఎస్.ఓ. 4307(E), తేదీ 29 నవంబరు, 2019, ఎస్.ఓ. 750(E), తేదీ 17 ఫిబ్రవరి, 2020 ప్రకటనల తొలగింపునకు ఆదేశిస్తూ   పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లోని  సబ్ సెక్షను  (1) మరియు  3వ సెక్షను  యొక్క 2వ  సబ్ సెక్షనులోని  సబ్ క్లాజు  (v) మరియు 23వ ప్రకరణం మరియు అనుబంధంగా పర్యావరణ(పరిరక్షణ) నియమాలు, 1986  యొక్క 5వ నియమంలోని  ఉపనియమం(3)లోని  ఉపవాక్యం(d) ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి భారత ప్రభుత్వం ఈ ముసాయిదా ప్రకటనను ప్రచురిస్తున్నది.

1. **సంక్షిప్తనామం మరియు ఆరంభం**

(i) ఈ ప్రకటనను పర్యావరణ ప్రభావ మదింపు ప్రకటన, 2020 (ఇకపై 'ఇ ఐ ఏ ప్రకటన, 2020' అని పిలువబడుతుంది) అని పిలువవచ్చు.

(ii) అధికార రాజపత్రంలో తుది ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి ఈ ప్రకటన అమలులోకి వస్తుంది.

2. **ప్రకటన వర్తింపు** : ఈ ప్రకటన ప్రాదేశిక జలప్రాంతంతో సహా భారతదేశం అంతటికీ వర్తిస్తుంది.

3. **నిర్వచనం:** సందర్భానుసారం అవసరమైతే తప్ప ఈ ప్రకటనలో పరిభాష కిందివిధంగా నిర్వచించబడుతుంది.

(1) **గుర్తింపు పొందిన పర్యావరణ ప్రభావ మదింపు నైపుణ్య వ్యవస్థ** (ఇకపై 'ఏ సి ఓ' అని పిలువబడు తుంది) అనే వ్యవస్థ భారత ప్రమాణ సాధికార సంస్థ(క్యు సి ఐ) యొక్క జాతీయ విద్యా శిక్షణ గుర్తింపు సంస్థ (ఎన్ ఏ బి ఇ టి) లేక కాలానుగుణంగా భారత మంత్రిత్వశాఖ ప్రకటించే ఏదైనా ఇతర సంస్థ యొక్క గుర్తింపును కలిగి ఉంటుంది.

(2) ''**చట్టం**'' అంటే పర్యావరణ(పరిరక్షణ) చట్టం, 1986 (1986 లోని చట్టం సంఖ్య 29)

(3) "**సమీక్ష**" అంటే ఇ ఐ ఏ తుది నివేదికతో సహా అన్ని ఆధారపత్రాలు, ముందస్తు పర్యావరణ అనుమతుల మంజూరు కోసం సమీక్ష సంఘం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ నివేదికలు, నిర్దేశిత నమూనాలోని దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం.

(4) ''**సమీక్ష సంఘం**" అంటే ఆయా అధికార పరిధులను బట్టి కేంద్రస్థాయి నైపుణ్య సమీక్ష సంఘం లేక రాష్ట్రస్థాయి నైపుణ్య సమీక్ష సంఘం లేక కేంద్రపాలిత ప్రాంతస్థాయి నైపుణ్య సమీక్ష సంఘం లేక జిల్లాస్థాయి నైపుణ్య సమీక్షసంఘం.

(5) "**ఆధార సమాచారం**" అంటే (ఇకపై 'బి ఎల్ డి' అని పిలువబడుతుంది) ఆ ప్రాంతంలోని లేక అధ్యయన ప్రాంతంలోని ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన గాలి, నీరు, నేల, చెట్లు, జీవులు, సామాజిక-ఆర్థిక తదితర అంశాల సమాచారంతో సహా ప్రాజెక్టు నిర్మాణానికి, విస్తరణకు పూర్వం అక్కడి పర్యావరణ స్థితిగతుల సమగ్ర వివరణ.

(6) "**సరిహద్దు ప్రాంతం**" అంటే భారతదేశానికి సరిహద్దుదేశాల వాస్తవాధీనరేఖ నుంచి 100 కిలోమీటర్ల లోపలివైపు వైమానిక దూరం.

(7) "**నిర్మాణ ప్రాంతం**" అంటే భవనాలు, నిర్మాణ ప్రాజెక్టులలో ప్రతిపాదించిన పునాదులు, సర్వీసు ఏరియాలతో కలిపి అన్ని అంతస్తులలోని నిర్మాణ ప్రాంతం.

(8) "**కేపిటల్ డ్రెడ్జింగ్**" అంటే సముద్రం అడుగున మేటలు వేసిన పదార్థాలను తొలగించి జలమార్గం లోతు పెంచి పెద్ద ఓడలు వెళ్ళే మార్గాన్ని సుగమం చేసే విధానం. ఓడరేవులు, నౌకాశ్రయాలు, జలమార్గాల లోపల, బయట డ్రెడ్జింగ్ కార్యకలాపాలు ఇందులో ముఖ్యమైనవి.

(9) **శ్రేణి 'ఏ '** అంటే ఈ ప్రకటనలోని షెడ్యూలులో 3వ అంశంలో పొందుపరచిన పట్టికలోని ప్రాజెక్టులు లేక కార్యక్రమాలు.

(10) **శ్రేణి 'బి1'** అంటే ఈ ప్రకటనలోని షెడ్యూలులో 4వ అంశంలో పొందుపరచిన పట్టికలోని ప్రాజెక్టులు లేక కార్యక్రమాలు.

(11) **శ్రేణి 'బి2'** అంటే ఈ ప్రకటనలోని షెడ్యూలులో 5వ అంశంలో పొందుపరచిన పట్టికలోని ప్రాజెక్టులు లేక కార్యక్రమాలు.

(12) "**కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి**" (ఇకపై "సి పి సి బి" అని పిలువబడుతుంది) జల (కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1974(1974 లో 6 వ చట్టం) ద్వారా ఏర్పాటు చేయబడిన సంస్థ.

(13) "**హరితభవన ధ్రువపత్రం**" అంటే ఏకీకృత నివాసస్థలం మదింపు యొక్క హరిత ప్రమాణం (జి ఆర్ ఐ హెచ్ ఏ); భారత హరిత భవన మండలి ( ఐ జి బి సి); లీడర్ షిప్ ఇన్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్ మెంట్ డిజైన్ (ఎల్ఈఈడీ) ఇండియా; ఎక్స్ లెన్స్ ఇన్ డిజైన్ ఫర్ గ్రేటర్ ఎఫిషియన్సీస్ ( ఇ డి జి ఇ) లేక కాలానుగుణంగా భారతమంత్రిత్వశాఖ అనుమతించే ఏదైనా థర్డ్ పార్టీ హరిత భవన ప్రమాణాల వ్యవస్థ ప్రమాణాల నిర్ధారణలద్వారా అందజేసే ధ్రువపత్రం.

(14) "**సమాహారం**" అంటే ఈ ప్రకటనలోని 24 వ పేరాలోని (3) వ సబ్-పేరాలో వివరించిన విధానాన్ని బట్టి కొన్ని గనుల సమూహం లేక కౌలు/ఒడంబడికల సమూహం.

(15) "**సమాహార ధ్రువపత్రం**" గనులు మరియు భూగర్భశాస్త్ర సంచాలకులు లేక ఎవరైనా యోగ్య అధికారులు గనులు లేక కౌలుప్రాంతాలకు ఇచ్చే ధ్రువపత్రం.

(16) "**వ్యాపారసంస్థల పర్యావరణ బాధ్యత**" (ఇకపై 'సి ఇ ఆర్' అని పిలువబడుతుంది) అనేది ఇ ఎం పి లో భాగం. ఇందులో ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన అంశాల ఆధారంగా మరియు/లేక సామాజిక అవసర ఆధారిత మదింపు కోసం చేసిన ఇ ఐ ఏ అధ్యయనాలలో తేలిన అంశాల ఆధారంగా ప్రాజెక్టు ప్రతిపాదకుడు ప్రాజెక్టు సమీప పరిసరాలలో పర్యావరణ పరిరక్షణకోసం నిర్దేశిత కార్యక్రమాలను విధిగా చేపట్టాలి.

(17) "**తీర ప్రాంత నియంత్రణ జోను**" (ఇకపై 'సి ఆర్ జడ్' అని పిలువబడుతుంది) కోస్తా నియంత్రణ జోను ప్రకటన, 2019 మరియు అనంతర కాలంలో చేసిన సవరణల ద్వారా గుర్తించబడిన ప్రాంతం.

(18) "**ప్రమాదకర కాలుష్య ప్రాంతం**" అంటే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చేత కాలానుగుణంగా గుర్తించబడే పారిశ్రామిక ప్రాంతసమూహం లేక ప్రదేశం;

(19) "**జిల్లాస్థాయి లేక డివిజినల్ స్థాయి నిపుణుల మదింపు కమిటీ**" (ఇకపై 'డి ఇ ఏ సి' అని పిలువబడు తుంది) ప్రాజెక్టుల పర్యావరణ సమీక్షల గురించి తగిన సూచనలు చేయడంకోసం అడిగిన మీదట రాష్ట్ర ప్రభుత్వాలు లేక కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు అందించిన సూచనల ఆధారంగా చట్టంలోని 23వ ప్రకరణం ద్వారా సంక్రమించిన అధికారాలద్వారా ఈ ప్రకటన నిమిత్తం జిల్లా, డివిజినల్ స్థాయిలలో ఎస్ ఇ ఐ ఏ ఏ లేక యు టి ఐ ఏ ఏ ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం;

(20) "**జిల్లా సర్వే నివేదిక**" అంటే గనుల తవ్వకాలకు అనుమతించిన ప్రాంతాలలోని మేటలు, మెరకలను గుర్తించడంకోసం జిల్లాలోని భూగర్భశాస్త్ర శాఖ లేక నీటిపారుదల శాఖ లేక అటవీశాఖ లేక ప్రజా పనుల శాఖ లేక భూగర్భ జల మండళ్ళు లేక రిమోట్ సెన్సింగ్ శాఖ, గనులశాఖ మొదలైన అంశాల గురించిన తయారుచేసిన నివేదిక. అంతేకాక గనుల తవ్వకాలను నిషేధించవలసిన కోతకు గురయ్యే ప్రాంతాలను గుర్తించడం, మౌలిక వసతుల నిర్మాణాలకు వాటి సామీప్యాన్ని గుర్తించడం, తవ్విన గనుల పూడికకు తగిన వ్యవధి ఇవ్వడం, పూడికల వార్షిక శాతపు గణన;

(21) "**ఎకో సెన్సిటివ్ ప్రాంతాలు**"(ఇకపై 'ఇ ఎస్ ఏ' అని పిలువబడతాయి) పర్యావరణ(పరిరక్షణ) చట్టం, 1986 యొక్క 3 వ సెక్షను లోని సబ్ సెక్షను (2) మరియు కాలక్రమంలో వెలువడిన దాని సవరణల ద్వారా ప్రకటించిన ప్రాంతాలు;

(22) "**ఎకో సెన్సిటివ్ జోనులు**"(ఇకపై 'ఇ ఎస్ జెడ్' అని పిలువబడతాయి) పర్యావరణ(పరిరక్షణ) చట్టం, 1986 యొక్క 3 వ సెక్షను లోని సబ్ సెక్షను (2) మరియు కాలక్రమంలో వెలువడిన దాని సవరణల ద్వారా ప్రకటించిన ప్రాంతాలు;

(23) "**పర్యావరణ ప్రభావ మదింపు నివేదిక**" (ఇకపై 'ఇ ఐ ఏ' అని పిలువబడుతుంది) నియంత్రణ సంఘం నిర్దేశించిన నిబంధనల ఆధారంగా మరియు ఈ ప్రకటనలోని అనుబంధం-x లో ఇచ్చిన మాదిరి నమూనాను అనుసరించి ప్రతిపాదిత ప్రాజెక్టుకోసం ఒక ఏ సి ఓ ద్వారా ప్రాజెక్టు ప్రతిపాదకుడు తయారుచేసే దస్తావేజు.

a. "**ముసాయిదా ఇ ఐ ఏ నివేదిక**" - నియంత్రణ సంఘ ఆదేశాలను అనుసరించి ప్రజాభిప్రాయం నిమిత్తం తయారుచేసే ఇ ఐ ఏ నివేదిక;

b. "**తుది ఇ ఐ ఏ నివేదిక**" - ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ తగిన ఉపశమన చర్యలతో, కాలావధితో కూడిన కార్యాచరణతో, ప్రాజెక్టు సమీక్ష నిమిత్తం ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి తగిన ధనం సమకూర్చుకోవడం వంటివాటితో ఇ ఐ ఏ తయారుచేసే నివేదిక;

(24) "**ఇ ఐ ఏ సమన్వయకర్త**" అను వ్యక్తి క్షేత్ర నిపుణుడు మరియు కార్య నిర్వహణ నిపుణులకు సమన్వయకర్త మరియు 'ఏ సి ఓ' చేత గుర్తింపు పొందినవాడు.

(25) "**పర్యావరణ నిర్వహణ ప్రణాళిక నివేదిక**" ( ఇకపై 'ఇ ఎం పి' అని పిలువబడుతుంది) - ఈ ప్రకటనలోని అనుబంధం – XI లో ఇచ్చిన సాధారణ నమూనాను అనుసరించి ఏ సి ఓ ద్వారా ప్రాజెక్టు ప్రతిపాదకుడు తాను ప్రతిపాదించే ప్రాజెక్టుకోసం తయారుచేసే దస్తావేజు.

(26) "**విస్తరణ**" అంటే గనుల కౌలు ప్రాంతం లేక ప్రాజెక్టు ప్రాంతం లేక వ్యవసాయయోగ్య ప్రాంతం లేక నిర్మిత ప్రాంతం లేక పొడవు లేక ఉత్పత్తి సామర్థ్యం లేక ఉత్పాదక సామర్థ్యం లేక సర్వత్రా లేక నడపగలిగే సామర్థ్యం మొదలైన ప్రాజెక్టుకు అనువర్తించే ఆయా పథకాల నిర్దేశిత అవధులను దాటి సామర్థ్యాల

పెంపుదలను అదుపుచేయడం తదితర షెడ్యూలులోని అంశాలను లేక ఇసికి పూర్వంగానీ లేక ఇపికి తరువాతగానీ మైనింగు ప్రాజెక్టుల విషయంలో సందర్భాన్ని బట్టి వర్తించేటట్టు చేయడం.

(27) "**నిపుణుల సమీక్షా సంఘం**" (ఇకపై 'ఇ ఏ సి' అని పిలువబడుతుంది) కేంద్రస్థాయిలో నిర్దేశిత ప్రాజెక్టులను సమీక్షించి తగిన సూచనలు ఇవ్వడంకోసం భారత మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం.

(28) "**ఫారం**" అంటే ఈ ప్రకటనకు అనుబంధంగా ఇచ్చిన ఫారం/ఫారాలు.

(29) " **ఫంక్షనల్ ఏరియా ఎక్స్ పర్ట్**" (ఇకపై 'ఎఫ్ ఏ ఇ' అని పిలువబడతాడు) ఏ సి ఓ చేత గుర్తించబడిన మరియు ఏ సి ఓ కార్యనిర్వాహకవర్గంలో సభ్యుడైన నిపుణుడు.

(30) "**సాధారణ నియమం**" (ఇకపై 'జి సి' అని పిలువబడుతుంది) అంటే బి1 కేటగిరీ లో చేర్చిన ఏ ప్రాజెక్టు అయినా లేక కార్యక్రమమైనా కేటగిరీ లో ఒకవేళ దిగువ (a) లేక (b) లో చూపినట్టు అంతటా ఉన్నా లేక ఒక భాగంలోనే ఉన్నా ఎటువంటి మార్పులూ చేయకుండానే కేంద్రస్థాయిలో సమీక్షించాలి.

a. దిగువ తెలిపిన సరిహద్దులనుంచి షెడ్యూలు లోని 3, 5, 32, 33 అనే సంఖ్యల అంశాలకు సంబంధించి 10 కి.మీ. ల లోపల ఇతర అంశాలకు సంబంధించి 5 కి.మీ.ల లోపల ఉండాలి –

   (i) రక్షిత ప్రాంతాలు; లేక

   (ii) ప్రమాదకర కాలుష్య ప్రాంతాలు; లేక

   (iii) ఎకోసెన్సిటివ్ ప్రాంతాలు; లేక

   (iv) అంతర్రాష్ట్ర లేక కేంద్రపాలిత ప్రాంతాలు

b. దిగువ సరిహద్దులలోపల –

   (i) తీవ్రస్థాయి కాలుష్య ప్రాంతాలు; లేక

   (ii) ఎకో-సెన్సిటివ్ జోను.

(31) **కోస్తా ద్వీప నియంత్రణ జోను** (ఇకపై 'ఐ సి ఆర్ జెడ్' అని పిలువబడుతుంది) కోస్తా ద్వీప నియంత్రణ జోను ప్రకటన , 2019 మరియు అనంతర కాలంలో వెలువడిన సంబంధిత సవరణల ద్వారా ప్రకటితమైన జోను.

(32) " **డ్రెడ్జింగ్ నిర్వహణ**" సముద్రంలో నౌకల రాకపోకలకోసం, నిర్మాణాలకోసం లేక ఇతర కార్యకలాపాల కోసం ఎప్పుడూ తగినంత నీటిలోతు ఉండటంకోసం సముద్ర జలరవాణా మార్గాలలో, నౌకాశ్రయాలలో, లంగరు వేసే చోట్లలో పేరుకుపోయే దిబ్బలు, అవక్షేపాలను సమయానుగుణంగా తొలగించడం;

(33) "**సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా వ్యవస్థలు**" అంటే సూక్ష్మ, చిన్నతరహా మరియు మధ్యతరహా వ్యవస్థల అభివృద్ధి చట్టం, 2006( 2006 లోని చట్టం సంఖ్య 27) మరియు దాని అనంతర సవరణలలో నిర్వచించిన ప్రాజెక్టు;

(34) " **ఖనిజ శుద్ధి**" అంటే భౌతిక లేక భౌతిక రసాయన పద్ధతుల ద్వారా వేరుచేసిన విలువైన ఖనిజధాతు భాగాలు కేంద్రీకృతం చేసే విధానం.

(35) "**మినిస్ట్రీ**" అంటే భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ;

(36) "**ఆధునికీకరణ**" సందర్భాన్ని బట్టి నియంత్రణ సంఘం మంజూరుచేసిన ముందస్తు - ఇ సి లేక ముందస్తు – ఇ పి కలిగిన ప్రస్తుత గనుల కౌలు ప్రాంతంలో తవ్వకాల శాతం పెంపుదలతో సహా అమలులో మార్పు లేక సాంకేతికత విషయంలో లేక ముడిసరుకు మిశ్రమం విషయంలో లేక ఆటంకాల తొలగింపు లేక పనిదినాల పెంపు లేక ప్రాజెక్టు యొక్క పరిశ్రమ సామర్ధ్య వినియోగం మరియు యాంత్రిక ఉపకరణాల పెంపు మొదలైనవి.

(37) "**అసమ్మతి**" అంటే పథకానికి సంబంధించి ముందస్తు పర్యావరణ అనుమతులు లేక ముందస్తు పర్యావరణ అంగీకారాల విషయంలో నియంత్రణ మండలి విధించిన నియమ నిబంధనల పట్ల అసమ్మతి.

(38) "**ప్రకటిత పరిశ్రమ ప్రదేశం**" అంటే కేంద్ర ప్రభుత్వం లేక రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత పాలకుల చేత 14 సెప్టెంబర్, 2006 కు ముందుగా ప్రకటింపబడిన లేక ఇ ఐ ఏ ప్రకటన,2006 ద్వారాగానీ లేక ప్రస్తుత ప్రకటన ద్వారాగానీ ముందస్తు పర్యావరణ అనుమతులు పొందిన ఉద్యానవనాలు, భవన సముదాయాలు, ప్రాంతాలు, ఎగుమతి ప్రాసెసింగు జోనులు(ఇ పి జెడ్); ప్రత్యేక ఆర్ధిక మండళ్ళు( ఎస్ ఇ జెడ్); జీవసాంకేతిక ఉద్యానవనాలు; చర్మ పరిశ్రమ సముదాయాలు; కోస్తా ఆర్ధిక మండళ్ళు(సి ఇ జెడ్); ప్రత్యేక పెట్టుబడి ప్రాంతం( ఎస్ ఐ ఆర్); జాతీయ పెట్టుబడి మరియు ఉత్పత్తి మండళ్ళు (ఎన్ ఐ ఎం జెడ్); పారిశ్రామిక నడవా; ద్రవ ఇంధన, రసాయనిక మరియు పెట్రో రసాయనాల పెట్టుబడి మండళ్ళు ( పి సి పి ఐ ఆర్) మొదలైనవి.

(39) "**రక్షిత ప్రాంతాలు**" వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972( 1972 లోని 53వ చట్టం) మరియు కాలానుగుణంగా చేసిన దాని సవరణలలో ప్రకటించిన ప్రాంతాలు.

(40) "**ముందస్తు పర్యావరణ అనుమతులు**" (ఇకపై 'ముందస్తు-ఇసి' అని పిలువబడుతుంది) షెడ్యూలులో నిర్దేశించిన సమీక్ష సంఘం అనుమతి అవసరమైన కేటగిరీ 'ఏ'; కేటగిరీ 'బి1'; మరియు కేటగిరీ 'బి2' ప్రాజెక్టుల విషయంలో సమీక్ష సంఘం చేసిన సూచనల ఆధారంగా నియంత్రణ మండలి ఇచ్చే అనుమతి.

(41) "**ముందస్తు పర్యావరణ సమ్మతి**" (ఇకపై 'ముందస్తు ఇ పి' అని పిలువబడుతుంది) షెడ్యూలులో నిర్దేశించినట్లు సమీక్ష సంఘం పరిశీలన అవసరంలేని కేటగిరీ 'బి2' లోని పథకాల విషయంలో ప్రతిపాదిత పథకాలకు నియంత్రణ మండలి జారీచేసే అనుమతి లేక సమ్మతి;

(42) "**ముందస్తు పర్యావరణ అనుమతుల నిబంధనలు**" అంటే ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతి అవసరమైన ప్రాజెక్టుల విషయంలో నియంత్రణ మండలి నిర్దేశించిన నిబంధనలు.

a. "**నిర్దిష్ట నిబంధనలు**" అంటే పథకాన్ని బట్టి, ప్రాంతాన్ని బట్టి ప్రతి అంశానికి సంబంధించి సమీక్ష సంఘం ఏవైనా నిర్దిష్ట నిబంధనలు రూపొందిస్తే; మరియు

b. "**ప్రమాణ నిబంధనలు**" అంటే ముందస్తు-ఇ సి లేక ముందస్తు-ఇపి మంజూరు చేసే ప్రతి అంశంలోనూ కాలానుగుణంగా మంత్రిత్వశాఖ విడుదల చేసే నిబంధనలు. అయినప్పటికీ సమీక్ష నిర్వహణలో ప్రతి అంశంలోనూ నిపుణుల సూచనల ఆధారంగా ముందస్తు-ఇ సి విషయంలో సమీక్షా సంఘం మరియు ముందస్తు-ఇ పి విషయంలో నియంత్రణ మండలి ఈ నిబంధనలను మార్చవచ్చు;

(43) "**ప్రాజెక్టు**" అంటే పరిశ్రమ లేక కార్యక్రమం;

(44) "**ప్రాజెక్టు జీవనకాలం**" అంటే (i) నిర్మాణం లేక స్థాపన లేక సంస్థ లేక ప్రారంభం; (ii) అమలు; మరియు (iii) అనావశ్యకత లేక ముగింపు లేక నాశనం చేయు – అనే దశలలోని ప్రాజెక్టు జీవన కాలం;

(45) "**ప్రాజెక్టు ప్రతిపాదకుడు**" అంటే పరిశ్రమ సంచాలక మండలి లేక అర్హుడైన అధికార ప్రతినిధి లేక వ్యక్తి లేక సంస్థ లేక ధర్మనిధి లేక పరిమిత రుణ భాగస్వామ్యం లేక సంయుక్త వ్యాపారం లేక ప్రత్యేక ప్రయోజన విధానం/వ్యవస్థ లేక ప్రాజెక్టుల వ్యవహారాలను పర్యవేక్షించే మరియు ఈ ప్రకటనకోసం నియంత్రణ మండలికి ఉత్తరప్రత్యుత్తరాలను జరిపే మరియు అధికారిక పత్రాలను సమర్పించే కేంద్ర లేక రాష్ట్ర లేక స్థానిక సంస్థ లేక సంబంధిత యోగ్య అధికారి చేత గుర్తించబడిన లేక నియమించబడిన ప్రాజెక్టు వ్యవహారాలలో సంపూర్ణ అధికారం కలిగిన ఒక వ్యక్తి లేక ప్రజా లేక ప్రైవేటు ప్రతినిధి;

(46) "**ప్రజా సంప్రదింపు**" అంటే పథక రూపకల్పనలో ప్రాజెక్టు యొక్క పర్యావరణ ప్రభావాలవల్ల వాస్తవంగా నష్టపోయే స్థానికులు మరియు ఇతరుల సమస్యలను నిర్ధారించుకొని వారి సమస్యలను పరిగణించి పరిష్కారానికి అనుగుణంగా చేసే ఏర్పాటు;

(47) "**నియంత్రణ మండలి**" అంటే మంత్రిత్వశాఖ లేక రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి లేక కేంద్రపాలిత ప్రాంత స్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి;

(48) "**షెడ్యూలు**" అంటే ఈ ప్రకటనకు అనుబంధంగా ఇచ్చిన షెడ్యూలు;

(49) "**పరిధి**" అంటే ముందస్తు-ఇ సి అవసరమైన ప్రాజెక్టుల విషయంలో ఇ ఐ ఏ నివేదిక సిద్ధం తయారు చేయడంకోసం నియంత్రణ మండలి చేసే నిబంధనల పరిభాషను నిర్ధారించడం;

(50) "**సెకండరి లోహశోధన ప్రక్రియ**" అంటే లోహ ముడిపదార్థ పరివర్తన పద్ధతి ద్వారా వెలువడే తుక్కు, మిగిలిపోయిన పదార్థం, కడ్డీలు మొదలైనవాటిని పరిశ్రమల ముడిసరుకుగా స్వీకరించి ప్రారంభించే అసంపూర్ణ లేక సంపూర్ణ ఉత్పత్తుల ప్రక్రియ;

(51) "**తీవ్ర కాలుష్య ప్రాంతం**" అంటే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలిచే ఎప్పటికప్పుడు తీవ్ర కాలుష్య ప్రాంతం గా గుర్తించబడే పరిశ్రమల సముదాయ ప్రాంతం;

(52) "**రాష్ట్ర స్థాయి నిపుణుల సమీక్షా సంఘం**" (ఇకపై 'ఎస్ ఇ ఏ సి' గా పిలువబడుతుంది) అంటే అడిగిన ప్రాజెక్టుల పర్యావరణ సమీక్ష మరియు తగిన సూచనలకోసం రాష్ట్రస్థాయిలో ఈ ప్రకటన నిమిత్తం మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం;

(53) "**రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి**" (ఇకపై 'ఎస్ పి సి బి' అని పిలువబడుతుంది) జల(కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1974(1974 లోని 6 వ చట్టం) ద్వారా ఏర్పాటుచేయబడిన మండలి;

(54) "**రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి**" (ఇకపై 'ఎస్ ఈ ఐ ఏ ఏ' అని పిలువబడుతుంది) అంటే పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 యొక్క 3వ ప్రకరణం లోని ఉపప్రకరణం (3) ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన మండలి;

(55) "**అధ్యయన ప్రాంతం**" అంటే అంశాన్ని బట్టి కేటగిరీ 'ఏ'లోని ప్రాజెక్టుల సరిహద్దులకు సమీప పరిసర ప్రాంతాలలోని 10 కి.మీ.ల లోపు వైమానికమార్గం లేక కేటగిరీ 'బి' లోని పథకాల సరిహద్దుల సమీప పరిసర ప్రాంతాలలోని 5 కి.మీ. ల లోపు వైమానికమార్గం;

(56) "**ఉల్లేఖన నిబంధనలు**" (ఇకపై 'టి ఓ ఆర్' అని పిలువబడుతుంది) అంటే ప్రాజెక్టుల ఏర్పాటులో, ఇ ఐ ఏ తయారుచేయడం కోసం నియంత్రణ మండలి నిర్దేశించిన సవివరణాత్మక పరిధి;

a. "**నిర్దిష్ట ఉల్లేఖన నిబంధనలు**" అంటే నిర్దిష్ట ప్రాజెక్టును, ప్రాంతాన్ని ఉద్దేశించి సమీక్షా సంఘం నిర్దేశించిన ఇ ఐ ఏ నివేదిక తయారుచేయడానికి ఆవశ్యకమైన ఉల్లేఖన నిబంధనలు; మరియు

b. " **ప్రమాణ ఉల్లేఖన నిబంధనలు**" అంటే షెడ్యూలులో చేర్చిన ప్రాజెక్టులకు సంబంధించిన ఇ ఐ ఏ నివేదిక తయారుచేయడం కోసం ఎప్పటికప్పుడు మంత్రిత్వశాఖ విడుదలచేసే ఉల్లేఖన నిబంధనలు;

(57) "**కేంద్ర పాలితప్రాంత స్థాయి సమీక్షా సంఘం**" (ఇకపై 'యు టి ఇ ఏ సి' అని పిలువబడుతుంది) అంటే ఈ ప్రకటన నిమిత్తం కోరిన ప్రాజెక్టుల పర్యావరణ సమీక్ష కోసం మరియు తగిన సూచనలను అందించడం కోసం కేంద్రపాలిత ప్రాంత స్థాయిలో మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసే నిపుణుల సంఘం;

(58) "**కేంద్రపాలిత ప్రాంత స్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి**" (ఇకపై 'యు టి ఇ ఐ ఏ ఏ' అని పిలువబడుతుంది) అంటే పర్యావరణ(పరిరక్షణ) చట్టం, 1986 యొక్క 3వ సెక్షను లోని సబ్ సెక్షను (3) ద్వారా మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన మండలి;

(59) "**కేంద్ర పాలిత ప్రాంత కాలుష్య నియంత్రణ సంఘం**" (ఇకపై 'యు టి పి సి సి' అని పిలువబడుతుంది) జల(కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1974 ( 1974 లోని 6 వ చట్టం) ద్వారా ఏర్పాటుచేయబడిన సంఘం;

(60) "**అతిక్రమణ**" అంటే ఆయా అంశాలను అనుసరించి ముందస్తు-ఇసి లో నిర్దేశించిన అంశాలను పాటించకుండా, ముందస్తు -ఇ సి లేక ముందస్తు-ఇపి తీసుకోకుండా ముందుగానే ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రారంభించడం లేక ఆయా స్థలాలలో తవ్వకాలు జరపడం లేక ఉత్పత్తిని పెంచడం మరియు/లేక ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిధులు దాటి విస్తరించడం;

**4. ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతికి కావలసినవి**

(1) ఏదైనా ప్రాజెక్టునిర్మాణానికి లేక స్థాపన లేక సంస్థ ఏర్పాటు లేక తవ్వకం లేక ఆధునికీకరణ ఏది ముందు మొదలుపెడితే అది లేక ఉత్పత్తి పెంపుదల మరియు/లేక జారీచేసిన ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లలో నిర్దేశించిన పరిధిని దాటి ప్రాజెక్టు ప్రాంత విస్తరణ కోసం షెడ్యూలులో నిర్దేశించిన కేటగిరీ 'ఏ'; కేటగిరీ 'బి' ; మరియు కేటగిరీ 'బి2' లకు చెంది సమీక్షా సంఘానికి సమర్పించబడి సంబంధిత నియంత్రణ మండలి నుంచి ముందస్తు పర్యావరణ అనుమతులు పొందిన తరువాత మాత్రమే విస్తరణ లేక ఆధునికీకరణలతోపాటు నూతన ప్రాజెక్టులు లేక కార్యక్రమాలు సాధ్యమవుతాయి.

(2) షెడ్యూలులో నిర్దేశించిన సమీక్షా సంఘానికి నివేదించనవసరం లేని షెడ్యూలులో పొందుపరచిన కేటగిరీ 'బి2'కి సంబంధించి ప్రాజెక్టుల లేక కార్యక్రమాల విస్తరణ లేక ఆధునికీకరణలతో సహా నూతన ప్రాజెక్టులకు లేక కార్యక్రమాలకు సంబంధిత నియంత్రణ మండలినుంచి ముందస్తు పర్యావరణ అనుమతులు అవసరం. ఆయా అంశాలకు వర్తించే అప్పటికే మంజూరు అయిన ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లో నిర్దేశించిన పరిమితులను దాటి నిర్మించే ఏదైనా కట్టడం లేక స్థాపన లేక సంస్థ లేక తవ్వకం లేక ఆధునికీకరణలలో ఏది ముందుగా మొదలుపెడతారో దానికంటే ముందుగా ఈ అనుమతులు తప్పనిసరి.

(3) ఈ ప్రకటన నిమిత్తం స్థల రక్షణకోసం ఇనుప కంచె లేక ప్రహరీగోడ; రక్షణ సిబ్బంది కోసం తాత్కాలిక షెడ్డు; చెట్టు చేమలు లేనిచోట నేలను మెరక చేయడం; పథకానికి అవసరమైన భౌగోళిక-సాంకేతిక అన్వేషణలు 'నిర్మాణ కార్యాలు' గా పరిగణింపబడవని స్పష్టం చేయబడుతున్నది.

5. **ప్రాజెక్టులు మరియు కార్యక్రమాల వర్గీకరణ:-**

(1) ప్రధానమైన సామాజిక మరియు పర్యావరణ ప్రభావాల ప్రాదేశిక మరియు ప్రభావ పరిధుల ఆధారంగా షెడ్యూలులో నిర్దేశించిన ప్రాజెక్టులు అన్నీ కేటగిరీ 'ఏ', కేటగిరి 'బి' మరియు కేటగిరి 'బి2' అని మూడు వర్గాలుగా విభజించబడ్డాయి.

(2) ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ మరియు ఆధునికీకరణ తో సహా షెడ్యూలులోని కేటగిరి 'ఏ' లోని అన్ని ప్రాజెక్టులకు మంత్రిత్వశాఖనుంచి ముందస్తు-ఇసి తప్పనిసరి.

(3) ఈ ప్రకటనలోని క్లాజ్ 3 యొక్క సబ్ క్లాజ్ (30) లో నిర్వచించిన సాధారణ నియమాలను సంతృప్తిపరిచేవి కాకుండా మిగతావాటికి, ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ మరియు ఆధునికీకరణలతో సహా షెడ్యూలులోని కేటగిరి 'బి1' లోని అన్ని ప్రాజెక్టులకు వాటికి వర్తించే ఎస్ ఇ ఐ ఏ ఏ లేక యు టి ఇ ఐ ఏ ఏ నుంచి ముందస్తు-ఇసి అవసరం.

(4) ఈ ప్రకటనలోని క్లాజ్ 3 యొక్క సబ్ క్లాజ్ (30) లో నిర్వచించిన సాధారణ నియమాలను సంతృప్తిపరిచేవి, ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ మరియు ఆధునికీకరణలతో సహా షెడ్యూలులోని కేటగిరి 'బి1' లోని అన్ని ప్రాజెక్టులకు, ప్రాజెక్టుల కేటగిరిలో ఎటువంటి మార్పు లేకుండానే మంత్రిత్వశాఖ నుంచి ముందస్తు-ఇసి అవసరం.

(5) షెడ్యూలు లో నిర్దేశించిన సమీక్షా సంఘు పరిశీలన అవసరమైన కేటగిరి 'బి2' లోని అన్ని ప్రాజెక్టులకు వాటికి వర్తించే ఎస్ ఇ ఐ ఏ ఏ లేక యు టి ఇ ఐ ఏ ఏ లనుంచి ముందస్తు-ఇసి తప్పనిసరి.

(6) కేటగిరి 'బి2' లోని ఇతర ప్రాజెక్టులు అన్నింటికీ ( సబ్ క్లాజ్ (5)లో నిర్దేశించినవి కాకుండా ఇతర ప్రాజెక్టులు) వాటికి వర్తించే ఎస్ ఇ ఐ ఏ ఏ లేక యు టి ఇ ఐ ఏ ఏ నుంచి ముందస్తు-ఇపి అవసరం. ఈ ప్రాజెక్టులకు సమీక్షాసంఘు పరిశీలన అవసరం లేదు.

(7) కేంద్రప్రభుత్వం నిర్ణయించిన జాతీయ భద్రత మరియు రక్షణకు సంబంధించిన లేక ఇతర వ్యూహాత్మక అంశాల విషయంలో ప్రాజెక్టుల కేటగిరిలో ఎటువంటి మార్పు లేకుండానే మంత్రిత్వశాఖ నుంచి వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి అవసరం. ఇటువంటి ప్రాజెక్టుల సమాచారాన్ని మాత్రం సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంచరాదు.

**6. నిపుణుల సమీక్షా సంఘం(ఇ ఏ సి):-**

(1) ఇ ఏ సి లో దిగువ తెలిపిన అర్హతలు కలిగిన నిపుణులు మాత్రమే ఉంటారు.

(a) **విద్యార్హతలు**: ఆ వ్యక్తి సైన్సు లేక కామర్సు లేక ఆర్ట్సు లేక న్యాయశాస్త్రం లేక వ్యాపార నిర్వహణ లేక వ్యవసాయం లేక ఉద్యానపాలనవిద్య లేక అర్థశాస్త్రం లో కనీసం స్నాతకోత్తరస్థాయి పట్టా(పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ); లేక టెక్నాలజీ లేక ఇంజినీరింగు లేక ఆర్కిటెక్చర్ లో ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రత; లేక వృత్తిగత ధ్రువపత్రం(సి.ఏ., సి.ఎస్., మరియు సి ఎం ఏ) కలిగి ఉండాలి.

(b) **వయసు**: సమీక్షా సంఘం పేరు ప్రతిపాదించే నాటికి 70 సంవత్సరాలలోపు ఉండాలి.

(c) **అనుభవం**: దిగివ తెలిపిన సంబంధిత రంగాలలో 15 సంవత్సరాల అనుభవం:

(i) **పర్యావరణ స్థితి** : పర్యావరణ స్థితికి సంబంధించిన అంచనా, పర్యవేక్షణ, విశ్లేషణ మరియు వ్యాఖ్యానాలలో నైపుణ్యం.

(ii) **ప్రాజెక్టు క్షేత్ర నిర్వహణ**: పర్యావరణ సేవలతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ లేక నిర్వహణ విధానం లేక కార్యకలాపాలు లేక గనుల వంటి రంగాలలో సౌకర్యాలు, సహజ వనరుల సేకరణ, నీటిపారుదల, విద్యుదుత్పత్తి, అణు విద్యుత్తు, ప్రాథమిక ప్రాసెసింగ్, వస్తు ఉత్పత్తి, మెటీరియల్స్ ప్రాసెసింగ్, తయారీ రంగం, కల్పనరంగం, భౌతిక మౌలిక వసతులు మొదలైన అంశాలలో నైపుణ్యం.

(iii) **పర్యావరణ ప్రభావ మదింపు ప్రక్రియ**: ఇ ఐ ఏ ను నిర్వహించడం మరియు అమలు చేయడం మరియు ఇ ఎం పి తయారీ మరియు ఇతర నిర్వహణ ప్రణాళికలలో నైపుణ్యం మరియు ఇ ఐ ఏ ప్రక్రియ పరికరాలను ఉపయోగించడం మరియు పర్యవసానాల అంచనాలో నైపుణ్యం మరియు విస్తృత పరిజ్ఞానం ఉన్న నిపుణులు.

(iv) ప్రమాదాల అంచనా లేక వృత్తిగత ఆరోగ్యం;

(v) జీవశాస్త్రం (వృక్ష మరియు జంతుజాల నిర్వహణ) లేక అటవీశాస్త్రం లేక వన్యప్రాణులు లేక సముద్ర/నౌకాశాస్త్రం;

(vi) ప్రాజెక్టుల సమీక్షతో సహా పర్యావరణ అర్థశాస్త్రంలో అనుభవం;

(vii) కాలుష్య నివారణ మరియు ఉపశమనం లేక పర్యావరణ శాస్త్రాలు;

(viii) వివిధ అభివృద్ధి రంగాలు మరియు పర్యావరణ అంశాలతో కూడిన ప్రభుత్వ పాలన లేక నిర్వహణ;

(ix) పర్యావరణ చట్టాలు; మరియు

(x) సామాజిక ప్రభావ మదింపు లేక పునరావాసం మరియు పున:స్థిరీకరణం

(2) ఇ ఏ సి కాలపరిమితి మూడేళ్ళు మించరాదు.

(3) చైర్మన్ లేక చైర్ పర్సన్ మరియు కార్యదర్శితో కలిపి ఇ ఏ సి శాశ్వత సభ్యులు 15 మందికి మించరాదు. అయినప్పటికీ చైర్మన్ లేక చైర్ పర్సన్ సంఘం ఏర్పాటుచేసే ఏదైనా ప్రత్యేక సమావేశంలో సంబంధిత రంగాలలోని నిపుణులను కో-ఆప్ట్ సభ్యులుగా చేర్చుకోవచ్చు.

(4) చైర్మన్ లేక చైర్ పర్సన్ ప్రభుత్వ పాలనలోని వివిధ అభివృద్ధి రంగాలలో లేక పర్యావరణ విధాన సంబంధ అంశాలలో అనుభవం కలిగిన నిపుణులు అయి ఉండాలి.

(5) చైర్మన్ లేక చైర్ పర్సన్ తాము హాజరు కానప్పుడు సభాధ్యక్షులుగా వ్యవరించడానికి వీలుగా సభ్యులనుంచి ఒకరిని చైర్మన్ లేక చైర్ పర్సన్ గా నియమిస్తారు.

(6) సమీక్షా సంఘం లేక మండలిలోని పదవీకాలంతో కలుపుకొని చైర్మన్ లేక చైర్ పర్సన్ తో సహా సభ్యుల గరిష్ఠ పదవీకాలం మూడేళ్ళ చొప్పున రెండువిడతలు. చైర్మన్ లేక చైర్ పర్సన్ మరియు సభ్యుడు ఈ ప్రకటనను అనుసరించి ఏర్పాటుచేసిన మండలి లేక సంఘంలో ఏకకాలంలో ఒకటి కంటె ఎక్కువ మండలి లేక సంఘాలలో సేవలు అందించరాదు.

(7) చైర్మన్ లేక చైర్ పర్సన్ మరియు సభ్యుల పదవీకాలం పూర్తికాకుండా సరైన కారణం లేకుండా, మంత్రిత్వ శాఖ తగిన విచారణ చేయకుండా తగ్గించరాదు.

(8) మంత్రిత్వశాఖ అవసరమని భావిస్తే ఒకటి కంటే ఎక్కువ నిపుణుల సమీక్షా సంఘాలను ఏర్పాటు చేయవచ్చు.

(9) ఇ ఏ సి కి సంబంధించిన సాధికార సభ్యులు ప్రాజెక్టు పరిధి తెలుసుకోవడానికి మరియు సమీక్షలకోసం ముందస్తు పర్యావరణ అనుమతులు అవసరమైన ఏ ప్రాజెక్టు ప్రాంతాన్నైనా ప్రాజెక్టు ప్రతిపాదకునికి ఏడురోజుల ముందుగా సమాచారం ఇచ్చి తనిఖీ చేయవచ్చు. ప్రాజెక్టు ప్రతిపాదకుడు తనిఖీకి తగిన సహకారం అందించాలి.

(10) సమూహ బాధ్యత అనే విధానంతో ఇ ఏ సి పనిచేస్తుంది. చైర్మన్ లేక చైర్ పర్సన్ ప్రతి అంశంలోనూ సమన్వయ సాధనకోసం ప్రయత్నం చేయాలి. లేనిపక్షంలో గరిష్ఠ సభ్యుల అభిప్రాయాలనే పరిగణించాలి.

ఒకవేళ గరిష్ఠ సభ్యుల అభిప్రాయాలను పరిగణించినప్పుడు అనుకూలంగాను, వ్యతిరేకంగాను మాట్లాడిన వారి అభిప్రాయాలను తీర్మానాల పుస్తకంలో నమోదు చేయాలి.

(11) ఈ సంఘానికి మంత్రిత్వశాఖ ప్రతినిధిగా సభ్య-కార్యదర్శిగా సంచాలకుడు లేక 'ఇ' స్థాయికి తక్కువ కాని శాస్త్రవేత్త లేక సమానస్థాయి అధికారి వ్యవహరిస్తారు.

(12) ఇ ఏ సి కనీసం నెలకు ఒకసారైనా సమావేశం కావాలి.

(13) ఇ ఏ సి ఏర్పాటు గురించి అనుసరించవలసిన ప్రక్రియను కాలానుగుణంగా మంత్రిత్వశాఖ జారీ చేస్తుంది.

**7. రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి లేక కేంద్రపాలిత ప్రాంత స్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి:-**

(1) ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ లో ఛైర్మన్ లేక ఛైర్ పర్సన్ మరియు సభ్య-కార్యదర్శి తో కలిపి ముగ్గురు సభ్యులు ఉంటారు. సభ్య-కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత పాలనలో పని చేస్తున్న సంచాలకస్థాయికి తక్కువకాని లేక సమానమైన స్థాయి అధికారి. సభ్య-కార్యదర్శికి పర్యావరణ చట్టాలపై అవగాహన ఉండాలి.

(2) ఎస్ ఇ ఐ ఏ ఏ లేక యు టి ఇ ఐ ఏ ఏ యొక్క కాలపరిమితి మూడేళ్ళు. అయినప్పటికీ ఒకవేళ మంత్రిత్వ శాఖ అవసరం లేక యుక్తమని భావిస్తే మండలి కాలపరిమితిని మూడు నెలలకు మించకుండా పొడిగించవచ్చు.

(3) ఛైర్మన్ లేక ఛైర్ పర్సన్ పర్యావరణ విధాన సంబంధ అంశాలు లేక నిర్వహణ లేక ప్రజాపాలనలోని వివిధ అభివృద్ధి రంగాలలో అనుభవం కలిగిన నిష్ణాతుడు అయి ఉండాలి. విద్యార్హతలు, వయస్సు మరియు అనుభవం ఈ ప్రకటన లోని క్లాజు 6 యొక్క సబ్ క్లాజ్ (1) లోని విధానాన్ని అనుసరించి ఉంటాయి.

(4) సమీక్షా సంఘం లేక మండలిలోని పదవీకాలంతో కలుపుకొని ఛైర్మన్ లేక ఛైర్ పర్సన్ తో సహా అనధికార సభ్యుల గరిష్ఠ పదవీకాలం మూడేళ్ళ చొప్పున రెండువిడతలు. ఛైర్మన్ లేక ఛైర్ పర్సన్ లేక సభ్యుడు ఏకకాలంలో ఈ ప్రకటన ద్వారా ఏర్పాటు చేసిన ఒకటి కంటే ఎక్కువ మండళ్ళు లేక సంఘాలలో సేవలు అందించరాదు.

(5) ఛైర్మన్ లేక ఛైర్ పర్సన్ మరియు సభ్యుల పదవీకాలం పూర్తికాకుండా సరైన కారణం లేకుండా, సంబంధిత రాష్ట్ర లేక కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు తగిన విచారణ చేయకుండా ఏకపక్షంగా తగ్గించరాదు.

(6) ప్రస్తుత మండలి పదవీకాలం ముగియడానికి కనీసం నలబై ఐదు రోజుల ముందుగా రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్రపాలిత ప్రాంత పాలకులు అధ్యక్షుడు మరియు సభ్యుల పేర్లను మంత్రిత్వశాఖకు పంపించాలి. ప్రస్తుత మండలి పదవీకాలం ముగిసే లోపుగా మంత్రిత్వశాఖ ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ అనే మండళ్లను ఈ ప్రకటన ప్రయోజనాలకోసం మళ్లీ ఏర్పాటు చేస్తుంది.

(7) ఒకవేళ ప్రస్తుత మండలి పదవీకాలం ముగియడానికి నలభై ఐదు రోజుల ముందుగా రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగం చైర్మన్ మరియు సభ్యుల పేర్లను పంపడంలో విఫలమైతే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగాన్ని సంప్రదించకుండానే మంత్రిత్వశాఖ ఈ ప్రకటన ప్రయోజనాల నిమిత్తం ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ అనే అధికార మండలిని ఏర్పాటు చేస్తుంది.

(8) ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ సమావేశాలలో తీసుకొనే నిర్ణయాలు సాధారణంగా ఏకగ్రీవం. ఒకవేళ నిర్ణయం గరిష్ఠసభ్యుల అభిప్రాయాల ఆధారంగా జరిగితే అపుడు అనుకూల, వ్యతిరేక అభిప్రాయాల వివరాలను తీర్మానాల్లో స్పష్టంగా నమోదుచేసి, దాని ఒక ప్రతిని మంత్రిత్వశాఖకు పంపించాలి.

(9) ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ నెలలో కనీసం ఒకసారైనా సమావేశం కావాలి.

**8. రాష్ట్ర లేక కేంద్రపాలిత ప్రాంత లేక జిల్లా స్థాయి నిపుణుల సమీక్షా సంఘం**

(1) ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి లేక డీ ఈ ఏ సి చైర్మన్, చైర్ పర్సన్, సభ్యుల విద్యార్హతలు, వయస్సు, అనుభవం ఈ ప్రకటనలోని క్లాజు 6 యొక్క సబ్-క్లాజ్ (1) లోని విధానాలనుబట్టి ఉంటాయి.

(2) ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి లేక డి ఈ ఏ సి యొక్క ఇతర ప్రమాణాలు మరియు విధులు ఈ ప్రకటనలోని 6వ క్లాజు యొక్క సబ్-క్లాజ్ (2) నుంచి (10) వరకు వివరించిన విధులను అనుసరించి ఉంటాయి.

(3) రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంతంలో సంచాలకుడు స్థాయికి తక్కువకాని లేక సమానమైన స్థాయి కలిగిన అధికారి ఆయా రాష్ట్ర ప్రభుత్వాల లేక కేంద్ర పాలిత ప్రాంతాల పాలకుల ప్రతినిధిగా ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి లకు కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

(4) రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేక కేంద్ర పాలిత ప్రాంత కాలుష్య నియంత్రణ మండలి యొక్క అధికారి డీ ఈ ఏ సి కి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

(5) జిల్లా యంత్రాంగం లేక రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్రపాలిత ప్రాంత యంత్రాంగం పంపించిన పేర్లను అనుసరించి ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ ప్రతి మూడేళ్ళకు ఒకసారి డీ ఈ ఏ సి ని మళ్లీ ఏర్పాటుచేస్తుంది.

(6) ప్రతి మూడేళ్ళకు కేంద్రప్రభుత్వ రాజపత్ర ప్రకటన ద్వారా ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి తిరిగి ఏర్పాటు చేయబడుతుంది. ఒకవేళ మంత్రిత్వశాఖ అవసరం మరియు ప్రయోజనకరమని భావిస్తే ప్రస్తుత సంఘ పదవీకాలాన్ని మూడు నెలలకు మించకుండా పొడిగించవచ్చు.

(7) ప్రస్తుత ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి ల పదవీకాలం ముగియడానికి కనీసం నలభై ఐదు రోజుల ముందుగా రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్రపాలిత ప్రాంత పాలకులు చైర్మన్ మరియు సభ్యుల పేర్లను మంత్రిత్వశాఖకు పంపించాలి. ప్రస్తుత మండలి పదవీకాలం ముగిసే లోపుగా మంత్రిత్వశాఖ ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి అనే మండళ్లను ఈ ప్రకటన ప్రయోజనాలకోసం మళ్లీ ఏర్పాటుచేస్తుంది.

(8) ఒకవేళ ప్రస్తుత ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి ల పదవీకాలం ముగియడానికి నలభై ఐదు రోజుల ముందుగా రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగం చైర్మన్ మరియు సభ్యుల పేర్లను పంప డంలో విఫలమైతే ఆయా రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగాన్ని సంప్రదించకుండానే మంత్రిత్వశాఖ ఈ ప్రకటన ప్రయోజనాల నిమిత్తం ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి అనే సమీక్షా సంఘాన్ని ఏర్పాటుచేస్తుంది.

(9) ఒకవేళ ప్రస్తుత డీ ఈ ఏ సి ల పదవీకాలం ముగియడానికి నలభై ఐదు రోజుల ముందుగా జిల్లా యంత్రాంగం లేక రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగం చైర్మన్ మరియు సభ్యుల పేర్లను ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి లకు పంపడంలో విఫలమైతే ఆ జిల్లా యంత్రాంగం లేక రాష్ట్రప్రభు త్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగాన్ని సంప్రదించకుండానే వాటికి వర్తించే విధంగా ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ ఈ ప్రకటన ప్రయోజనాల నిమిత్తం డీ ఈ ఏ సి సమీక్షాసంఘాన్ని ఏర్పాటు చేస్తుంది.

(10) అయితే మంత్రిత్వశాఖ సూచనలను అనుసరించి సంబంధిత ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ గడువు ముగిసేలోగా డీ ఈ ఏ సి లను ఏర్పాటు చేయడంలో విఫలమైతే తగినంతమంది సభ్యులతో సంబంధిత ఎస్ ఇ ఏ సి ని ఏర్పాటుచేయని ఎస్ ఈ ఐ ఏ ఏ లు లేదా యు టి ఈ ఐ ఏ ఏకు 6 నెలలు మించని కాలపరిమితితో సంబంధిత డీ ఈ ఏ సి లను మంత్రిత్వశాఖ ఏర్పాటుచేస్తుంది.

(11) పాలనా సౌలభ్యం కోసం మరియు ప్రతిపాదనలు పంపడంలోని ఆయా ప్రయోజనాలకోసం రాష్ట్రాలు లేక కేంద్ర పాలిత ప్రాంతాలలో ఒకటి కంటే ఎక్కువ ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి లను మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయవచ్చు.

(12) ఎస్ ఈ ఏ సి లేక యు టి ఈ ఏ సి లేక డీ ఈ ఏ సి లు నెలలో కనీసం ఒకసారైనా సమావేశం కావాలి.

9. **సాంకేతిక నిపుణుల సంఘం :-**

(1) పర్యావరణ(పరిరక్షణ) చట్టం, 1986 యొక్క 3వ ప్రకరణంలోని ఉపప్రకరణం (3) ద్వారా కేంద్రప్రభుత్వం చైర్మన్/చైర్ పర్సన్ మరియు సభ్య-కార్యదర్శి తో కలిపి గరిష్ఠంగా 10 మంది సభ్యులతో సాంకేతిక నిపుణుల సంఘాన్ని ఏర్పాటుచేస్తుంది.

(2) సాంకేతిక నిపుణుల సంఘం ఆయా విధానాల క్రమబద్ధీకరణ, ఈ ప్రకటన నిమిత్తం అవసరాన్ని బట్టి మంత్రిత్వశాఖ నిర్దేశించే లక్ష్యాలతో సహా శాస్త్రీయ పద్ధతులతో ప్రాజెక్టుల వర్గీకరణ లేక ఉపవర్గీకరణ తదితర విధులను నిర్వహించాలి.

(3) ఈ సంఘం కాల పరిమితి ఐదు సంవత్సరాలు.

(4) ప్రాజెక్టు ప్రతిపాదకునికి మంత్రిత్వ శాఖ 7 రోజుల ముందుగా సమాచారం ఇవ్వడం ద్వారా సాంకేతిక నిపుణుల సంఘ అధికారిక సభ్యులు పర్యావరణాన్ని ప్రభావితం చేసే ఏ ప్రాజెక్టు ప్రాంతాన్నైనా అందులోని ఏ విధమైన కార్యకలాపాలనైనా పర్యావరణ ప్రభావాల మదింపు కోసం దర్శించవచ్చు.

10. **ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతి ప్రక్రియలోని దశలు:-**

(1) కేటగిరి 'ఏ' లేక కేటగిరి 'బి1' లకు సంబంధించిన ముందస్తు పర్యావరణ అనుమతి ప్రక్రియలో ఆరు దశలు ఉంటాయి. అయినప్పటికీ ఏదైనా నిర్దిష్ట అంశానికీ లేక అంశాల సముదాయానికి సంబంధించిన అనువర్తనం గురించి ఈ ప్రకటనలో ముందు చెప్పబడుతుంది. ఆరు దశలు :

(1) వ దశ: పరిధి;

(2) వ దశ: ముసాయిదా ఈ ఐ ఏ నివేదిక తయారీ;

(3) వ దశ: ప్రజా సంప్రదింపు;

(4) వ దశ: తుది ఈ ఐ ఏ తయారీ;

(5) వ దశ: సమీక్ష; మరియు

(6) వ దశ: ముదస్తు పర్యావరణ అనుమతి మంజూరు లేక తిరస్కరణ.

(2) షెడ్యూలు లో నిర్దేశించిన ప్రకారం సమీక్షా సంఘానికి సమర్పించవలసిన కేటగిరి 'బి2' లోని ప్రాజెక్టుల ముందస్తు పర్యావరణ అనుమతి ప్రక్రియకు మూడు దశలు. మూడుదశల క్రమం:

(1) వ దశ: ఈ ఎం పి నివేదిక తయారీ;

(2) వ దశ: సమీక్ష;

(3) ముందస్తు పర్యావరణ అనుమతి మంజూరు లేక తిరస్కరణ.

(3) షెడ్యూలు లో నిర్దేశించిన ప్రకారం సమీక్షాసంఘానికి నివేదించనవసరం లేని కేటగిరి 'బి2' లోని ప్రాజెక్టుల ముందస్తు పర్యావరణ సమ్మతి ప్రక్రియకు గరిష్ఠంగా రెండు దశలు. ఆ రెండు దశల క్రమం:

(1) వ దశ: ఈ ఎం పి నివేదిక తయారీ;

(2) వ దశ: దరఖాస్తు పరిపూర్తి గురించి నియంత్రణ మండలి పరిశీలన; మరియు ముందస్తు పర్యావరణ సమ్మతి మంజూరు లేక తిరస్కరణ.

ఒకవేళ ఈ ఎం పి ని ఏ సి ఓ తయారు చేసినప్పటికీ ఈ ఎం పి యొక్క కచ్చితత్వానికి ప్రాజెక్టు ప్రతిపాదకునిదే పూర్తి బాధ్యత. ఈ ఎం పి నివేదిక నమోదైనప్పటికీ ప్రాజెక్టు లో అదనపు అంశాలను చేర్చమని నిర్దేశించే అధికారం నియంత్రణ మండలికి ఉంటుంది.

11. **ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతి కోసం దరఖాస్తు ప్రక్రియ**

(1) షెడ్యూలు లో చేర్చిన జాబితాలోని ప్రాజెక్టుకు సంబంధించి ముందస్తు-ఈసి లేక ముందస్తు-ఈపి కోసం ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఇచ్చిన విధంగా ప్రతి దశలోనూ ఆయా ఫారాలలో ఆధికారిక ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయాలి. దరఖాస్తు ఫారాలు ఆఫ్-లైన్ లో స్వీకరించబడవు.

| దశ / ప్రయోజనం | ఫారాలు | అనుబంధంతో | అనువర్తనం | నియంత్రణ మండలి |
|---|---|---|---|---|
| పరిధి | ఫారం-1 | పూర్వ సాధ్యాసాధ్య నివేదిక | కేటగిరి 'ఏ' మరియు 'బి1' లోని అన్ని ప్రాజెక్టులు | **మంత్రిత్వశాఖ:** కేటగిరి 'ఏ' మరియు కేటగిరి 'బి1' లోని (సాధారణ నియమాలను సంతృప్తిపరచే) ప్రాజెక్టులు; మరియు<br><br>ఆయా అంశాలు వర్తించే ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ: కేటగిరి 'బి1' లోని ( సాధారణ నియమాలను సంతృప్తి పరచని) ప్రాజెక్టులు మరియు కేటగిరి 'బి2' లోని ప్రాజెక్టులు. |
| ప్రజలతో సంప్రదింపులు | సామాన్య లేఖ | (i)ఆంగ్లంలో తయారుచేసిన ముసాయిదా ఈ ఐ ఏ నివేదిక యొక్క కనీసం 10 వాస్తవ(హార్డ్) ప్రతులు మరియు మృదు( సాఫ్ట్ లేక సాంకేతిక ) ప్రతి; మరియు<br>(ii)ఆంగ్లంలో మరియు రాష్ట్ర లేక కేంద్ర పాలిత ప్రాంతం యొక్క అధికార భాష లేక ప్రాంతీయ భాషలలో తయారుచేసిన ఈ ఐ ఏ నివేదిక | ఈ ప్రకటన లోని 14 వ క్లాజులోని సబ్-క్లాజ్ (1)లో ఇచ్చిన అన్ని ప్రాజెక్టులు. | సంబంధిత ఎస్ పి సి బి/ యు టి పి సి సి యొక్క సభ్య-కార్యదర్శి. |

| | | | | |
|---|---|---|---|---|
| | | సారాంశం యొక్క కనీసం 10 వాస్తవ(హార్డ్) ప్రతులు. | | |
| సమీక్ష | ఫారం-1 | (i)ఫారం-1ఏ; మరియు (ii) సంకల్ప ప్రణాళిక | షెడ్యూలు లోని 42 మరియు 43 అంశాల కాలమ్ (5) లో చేర్చిన అన్ని ప్రాజెక్టులు | వాటి వర్తింపునుబట్టి ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ. |
| | ఫారం-1 | (i)ఫారం-1బి2; (ii)ఈ ఎం పి; (iii) తుది లే అవుట్ ప్రణాళిక; (iv)సాధ్యాసాధ్య నివేదిక లేక గనుల ప్రాజెక్టుల విషయంలో అయితే తవ్వకాల ప్రణాళిక; (v) చిన్న తరహా ఖనిజాల తవ్వకాల విషయంలో అయితే జిల్లా సర్వే నివేదిక; (vi) ఒకవేళ సమూహార స్థితి అయితే సమూహార ధ్రువపత్రం. | 'బి2' వర్గంలోని అన్ని ప్రాజెక్టులు. | ఆయా అంశాలకు వర్తించే ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ. |

| | | | | |
|---|---|---|---|---|
| | ఫారం-2 | (i) ఈ ఐ ఏ తుది నివేదిక;<br>(ii)సాధ్యాసాధ్య నివేదిక ప్రతి లేక గనుల ప్రాజెక్టులు అయితే అనుమతించిన తవ్వకాల ప్రణాళిక;<br>(iii)తుది లే అవుట్ ప్రణాళిక ప్రతి;<br>(iv)ప్రజాసంప్రదింపు ఉత్తర్వులు;<br>(v)చిన్న తరహా ఖనిజాల తవ్వకం అయితే జిల్లా సర్వే నివేదిక; మరియు<br>(vi)సమాహార స్థితి అయితే సమాహార ధ్రువపత్రం; మరియు<br>(vii)విస్తరణ లేక ఆధునికీకరణ ప్రతిపాదనలు అయితే నియంత్రణ మండలి జారీ చేసిన ముందస్తు ఇసి లేక ముందస్తు ఇపి లకు పూర్వ స్థితిగతులకు సంబంధించిన | కేటగిరి 'ఏ' లేక కేటగిరి 'బి1' లోని అన్ని ప్రాజెక్టులు. | **మంత్రిత్వశాఖ**: కేటగిరి 'ఏ' మరియు కేటగిరి 'బి1' లోని( సాధారణ నియమాలను సంతృప్తి పరచే) ప్రాజెక్టులు;<br><br>వర్తింపును అనుసరించి ఎస్ ఈ ఐ ఏ ఏ లేక యు టి ఈ ఐ ఏ ఏ: కేటగిరి 'బి1' లోని ( సాధారణ నియమాలను సంతృప్తి పరచని) ప్రాజెక్టులు మరియు కేటగిరి 'బి2' లోని ప్రాజెక్టులు. |

| | | | | |
|---|---|---|---|---|
| | | అంగీకారపత్రం; మరియు (viii)ఈ ప్రకటన యొక్క 17 వ పేరాగ్రాఫ్ లోని ఉప పేరాగ్రాఫ్ (5) లో నిర్దేశించిన అవసరమైన ఇతర అంశాలు. | | |

ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లకు సంబంధించి వాటికి వర్తించే వ్యూహాత్మక ప్రతిపాదనల ప్రక్రియ అనుబంధం – XIVలో ఇవ్వబడింది.

**12. పరిధి :-**

(1) షెడ్యూలు లోని వర్గం ''బి2''లో చేర్చిన అన్ని ప్రాజెక్టులకు పరిధితో పనిలేదు.

(2) టి ఓ ఆర్ మంజూరుకోసం లేక ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లకు దరఖాస్తు చేయడానికి ముందే ప్రాథమిక లేక సెకండరీ సమాచారాన్ని సేకరించడంతో సహా సంబంధిత విషయాలలో ప్రాజెక్టు ప్రతిపాదకుని యొక్క శ్రద్ధను పెంచేవిధంగా ఎప్పటికప్పుడు మంత్రిత్వశాఖ అభివృద్ధి చేసే విభాగాలవారీ ప్రమాణాల టి ఓ ఆర్ మంత్రిత్వశాఖ వెబ్ సైట్ లో ఉంటుంది.

(3) నియంత్రణ మండలి సమీక్షా సంఘాన్ని సంప్రదించకుండానే 7 పనిదినాలలోపు సమ్మతించిన దరఖాస్తుల ప్రమాణ టి ఓ ఆర్ ను ఆన్ లైన్ ద్వారా దిగువ తెలిపిన ప్రాజెక్టులకు మంజూరు చేస్తుంది.

(a) షెడ్యూలు యొక్క 38 వ అంశంతో పాటుగా కాలమ్స్ (3) మరియు (4) లలోని ఆరోపం (i) మరియు (ii) లో నిర్దేశించిన సరిహద్దు ప్రాంతాలలోని అన్ని రహదారుల ప్రాజెక్టులకు;

(b) ఇటువంటి ప్రకటనలలో నిరాకరించని, గుర్తించబడిన పారిశ్రామిక ప్రాంతాలలో ప్రతిపాదించిన అన్ని ప్రాజెక్టులు;

(c) ఇంతకుమునుపే ముందస్తు పర్యావరణ అనుమతులు కలిగిన ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ ప్రతిపాదనలు;

(d) షెడ్యూలు యొక్క 42 మరియు 43 అంశాలతో పాటుగా కాలమ్ (4) లోని ఆరోపాలలో నిర్దేశించిన భవన నిర్మాణ మరియు ప్రాంతీయ అభివృద్ధి ప్రాజెక్టులు.

ప్రాజెక్టుకు మంజూరు చేసే ప్రమాణ టి ఓ ఆర్ గురించి సమీక్షా సంఘానికి విధిగా సమాచారం అందించాలి. ప్రమాణ టి ఓ ఆర్ జారీ చేసిన 30 రోజులలోపుగా అవసరమని భావిస్తే సమీక్షాసంఘం ప్రమాణ టి ఓ ఆర్ కు అదనంగా నిర్దిష్ట టి ఓ ఆర్ ను సూచించవచ్చు.

(4) సబ్-పేరాగ్రాఫ్ (3) లో నిర్దేశించినవి తప్ప ఇతర నూతన ప్రాజెక్టులు అన్నిటికీ ప్రమాణ టి ఓ ఆర్ తోపాటు నిర్దిష్ట టి ఓ ఆర్ అవసరమని భావిస్తే దరఖాస్తు చేసిన తేదీనుంచి 30 రోజుల లోపు నియంత్రణ మండలి సమీక్షా సంఘానికి సూచిస్తుంది. ఒకవేళ నియంత్రణ మండలి ఫారం-1 లో దరఖాస్తు చేసిన తేదీనుంచి 30 రోజులలోపు సమీక్షా సంఘానికి సమర్పించకపోతే 30 వ రోజు నియంత్రణ మండలి ఆన్ లైన్లో ఆయా రంగాలకు సంబంధించిన నిర్దిష్ట ప్రమాణ టి ఓ ఆర్ జారీ చేస్తుంది.

(5) సమీక్షా సంఘం సూచనల ఆధారంగా నియంత్రణ మండలి టి ఓ ఆర్ దరఖాస్తులను తిరస్కరించవచ్చు. అలా తిరస్కరించిన సందర్భంలో ప్రతిపాదకుని వ్యక్తిగత వివరణ అనంతరం... తిరస్కరణ నిర్ణయానికి కారణాలతో సహా దరఖాస్తు అందిన 60 రోజులలోపు రాతపూర్వకంగా ప్రాజెక్టు ప్రతిపాదకునికి తెలియజేయాలి.

(6) ప్రాజెక్టు ప్రతిపాదకుడు సమీక్షా సంఘం నిర్దేశించిన ఏదైనా నిర్దిష్ట రంగ ప్రమాణ టి ఓ ఆర్ తో పాటు నిర్దిష్ట టి ఓ ఆర్ ఆధారంగా ఇ ఐ ఏ నివేదిక తయారు చేయాలి.

(7) నదీ లోయ ప్రాజెక్టులు తప్ప ఇతర ప్రాజెక్టులకోసం నియంత్రణ మండలి జారీ చేసే ఉల్లేఖన నిబంధనలు విడుదలచేసిన నాటి నుంచి నాలుగు సంవత్సరాలు అమలులో ఉంటాయి. నదీలోయ ప్రాజెక్టుల విషయంలో ఈ కాలపరిమితి ఐదేళ్ళు.

(8) నియంత్రణ మండలి నిర్దేశించిన టి ఓ ఆర్ ను అనుసరించి ఒకవేళ ప్రాజెక్టు పరిధి లో ఏదైనా మార్పు ఉన్నట్లయితే ఆన్ లైన్లో ఫారం-3 లో టి ఓ ఆర్ సవరణ కోసం ప్రజా సంప్రదింపుల కంటే ముందుగా టి ఓ ఆర్ గడువు లోపుగా ప్రాజెక్టు ప్రతిపాదకుడు దరఖాస్తు చేయాలి. దరఖాస్తు చేసిన 30 రోజులలోపుగా

అవసరమైతే ఆ ప్రతిపాదనలను సమీక్షా సంఘానికి నివేదించాలి. ఏమైనప్పటికీ సవరించిన టి ఓ ఆర్ గడువు అంతకుముందు టి ఓ ఆర్ జారీచేసిన తేదీ నుంచి లెక్కించబడుతుంది.

(9) ఒకవేళ ఒకే ప్రాంతం లేక భూభాగానికి సంబంధించి ఒకటి కంటె ఎక్కువ ప్రతిపాదనలు వచ్చినట్లయితే అందులో అప్పటికే ఇతర ప్రాజెక్టుకు టి ఓ ఆర్ లేక ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరై ఉన్నట్లయితే అటువంటి అంశాల నిర్ణయాలను నిలిపివేయాలి. అపుడు నియంత్రణ మండలి లిఖితపూర్వకంగా ఆయా రాష్ట్ర లేక కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాతపూర్వకంగా సమాచారం అందిస్తుంది. ఆ రాష్ట్ర లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగ సలహా ఆధారంగా నిర్ణయం తీసుకోబడుతుంది.

13. **పర్యావరణ ప్రభావ మదింపు నివేదిక తయారీ:-**

(1) ఎప్పటికప్పుడు సి పి సి బి నిర్దేశించే లేక మంత్రిత్వ శాఖ జారీచేసే నిర్దిష్ట రంగ ఈ ఐ ఏ మార్గదర్శక సూచికలలో నిర్దేశించిన ఒప్పందాలకు అనుగుణంగా ఆధార సమాచారం సేకరించాలి.

(2) నదీలోయ ప్రాజెక్టులు తప్ప మిగిలిన ప్రాజెక్టుల ఇ ఐ ఏ నివేదిక విషయంలో వర్షాకాలానికి తప్ప మిగిలిన కాలాలలో ఒకదానికి ఆధార సమాచారాన్ని సేకరించాలి. అయినప్పటికీ టి ఓ ఆర్ మంజూరు చేయడానికి సమీక్షా సంఘం నిర్దేశించినట్లయితే వర్షాకాలానికి సంబంధించిన ఆధార సమాచారాన్ని కూడా సేకరించడం అవసరం.

(3) నదీలోయ ప్రాజెక్టుల విషయంలో ఈ ఐ ఏ నివేదికకోసం వర్షాకాలంతో సహా ఒక సంవత్సర కాలానికి సంబంధించిన ఆధార సమాచారాన్ని సేకరించాలి.

(4) పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 ద్వారా గుర్తించబడిన పర్యావరణ ప్రయోగశాల ద్వారా ఆధార సమాచార సేకరణ మరియు విశ్లేషణ జరగాలి.

(5) 12 నాటికల్ మైళ్ళు మించిన ప్రతిపాదిత ప్రాజెక్టుల విషయంలో అందుబాటులో ఉన్న ద్వితీయ స్థాయి సమాచారాన్ని కూడా ఆధార సమాచారంగా పరిగణించాలి.

(6) పరిధి కోసం చేసిన దరఖాస్తుతో సంబంధం లేకుండా సబ్-క్లాజ్ (1) నుంచి (5) లలో సూచించినట్లు ఏ దశలోనైనా ఆధార సమాచారం సేకరించవచ్చు. అయితే ప్రజా సంప్రదింపుల కోసం ఎస్ పి సి బి లేక యు టి పి సి సి ముసాయిదా ఇ ఐ ఏ నివేదిక సమర్పించే నాటికి ఆ ఆధార సమాచారం మూడు సంవత్సరాలకంటే మించి పాతది అయి ఉండకూడదు.

(7) పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 లో నిర్దేశించిన పర్యావరణ ప్రయోగశాలద్వారా సేకరించిన ప్రాజెక్టు ఏర్పాటు - అనంతర పర్యవేక్షణ సమాచారం కూడా ప్రాజెక్టుల విస్తరణ లేక ఆధునికీకరణల కోసం పరిగణించవచ్చు.

(8) నిర్దిష్ట రంగానికి మరియు ఆ రంగంకోసం పథకం యొక్క వర్గానికి గుర్తింపు పొందిన ఒక ఏ సి ఓ ద్వారా అనుబంధం-X లో ఇచ్చిన సాధారణ స్వరూపాన్ని అనుసరించి ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఇ ఐ ఏ నివేదిక తయారు చేయాలి.

(9) ప్రజా సంప్రదింపుల కోసం ముసాయిదా ఇ ఐ ఏ నివేదికను మరియు సమీక్ష కోసం తుది ఇ ఐ ఏ నివేదికను తయారు చేయాలి.

(10) అనుబంధం-XIII లోని నమూనాలో నిర్దేశించిన విధంగా ఇ ఐ ఏ నివేదికలో పర్యావరణ ప్రభావ మదింపులో పాల్గొన్న గుర్తింపు పొందిన ఇ ఐ ఏ సమన్వయకర్త మరియు ఫంక్షనల్ ఏరియా నిపుణుడు(లు) తో సహా విశ్వసనీయ ఇ ఐ ఏ సలహా సంస్థల వివరాలను వెల్లడించాలి. వారు విషయం లేక సమాచారం విషయంలో ప్రాజెక్టు ప్రతిపాదకునితోపాటు జవాబుదారులు.

(11) కేటగిరి - 'బి2' లో చేర్చిన జాబితాలోని ప్రాజెక్టులకు ఇ ఐ ఏ నివేదిక అవసరం లేదు. అయితే అనుబంధం-XI లో ఇచ్చిన సాధారణ స్వరూపాన్ని అనుసరించి ఏ సి ఓ ద్వారా తయారుచేసిన ఇ ఎం పి నివేదికను దరఖాస్తుతోబాటు సమర్పించాలి.

**14. ప్రజా సంప్రదింపులు**

(1) సాధారణంగా ప్రజా సంప్రదింపులలో రెండు అంశాలు ఉన్నాయి. అవి:

(a) ప్రకటనలో నిర్దేశించిన విధంగా స్థానిక ప్రభావిత ప్రజల సమస్యల నిర్ధారణ కోసం ప్రాజెక్టు ప్రాంతం ఒకటికంటే ఎక్కువ జిల్లాలలో వ్యాపించి ఉంటే జిల్లాలవారీగా ఆ ప్రాంతంలోని ప్రజల సమక్షంలో లేక వారికి అతి సమీపంలో నిర్వహించాలి.

(b) ప్రాజెక్టులో పర్యావరణానికి సంబంధించిన అంశాలలో న్యాయపరమైన అంశాలను లేవనెత్తే సంబంధిత ఇతర వ్యక్తుల స్పందనలను లిఖితపూర్వకంగా ఆహ్వానించాలి.

(c) అంతేకాక అవసరమైతే ప్రతి అంశానికి సంబంధించి ప్రాజెక్టు యొక్క స్థితిగతులను బట్టి ఏవైనా ఇతర మాధ్యమాలద్వారా కూడా ప్రజల సంప్రదింపుల నిర్వహణను సమీక్షా సంఘం లేక నియంత్రణ మండలి సూచించవచ్చు.

ఏదేమైనప్పటికీ ప్రకటన యొక్క 5వ క్లాజు లోని సబ్-క్లాజ్ (7) ద్వారా రక్షణరంగ ప్రాజెక్టుల విషయంలో ప్రజల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ మరియు/లేక సంప్రదింపులు సాధ్యాసాధ్యాల అవసరం ఉందో లేదో నియంత్రణ మండలి నిర్ణయించవచ్చు.

(2) 50 శాతాన్ని మించిన సామర్థ్యంతో జరిగే వర్గం 'ఏ' మరియు వర్గం 'బి1' కి చెందిన అన్ని నూతన లేక విస్తరణ లేక ఆధునికీకరణ పథకాలకు ప్రజా సంప్రదింపులు నిర్వహించాలి.

కానీ దిగువ తెలిపిన అంశాలకు ప్రజా సంప్రదింపు మినహాయించబడింది.

a. షెడ్యూలు యొక్క 4వ అంశంలో చేర్చబడిన నీటి పారుదల ప్రాజెక్టుల ఆధునికీకరణ;

b. షెడ్యూలు యొక్క 10 (ఎఫ్), 16, 17, 19, 20, 21, 23, 24, 25, 27, 36, 40 అంశాలలో చేర్చిన గుర్తించబడిన పారిశ్రామిక ప్రాంతాలలోకి వచ్చే అన్ని ప్రాజెక్టులు;
c. షెడ్యూలులోని 42 మరియు 43 అంశాలలో చేర్చిన అన్ని ప్రాజెక్టులు;
d. కేటగిరి 'బి2' లోని అన్ని ప్రాజెక్టులు మరియు కార్యక్రమాలు;
e. జాతీయ భద్రత మరియు రక్షణకు సంబంధించిన మరియు కేంద్రప్రభుత్వం నిర్దేశించే వ్యూహాత్మకమైన ఇతర పథకాలు;
f. 31 మరియు 38 అంశాలలో సూచించిన సరిహద్దు ప్రాంతాలలోని అన్ని శ్రేణీ ప్రాజెక్టులు.
g. 12 నాటికల్ మైళ్ళకు మించిన దూరంలో సముద్ర తీరంలో ఉన్న అన్ని ప్రాజెక్టులు.

షెడ్యూలులోని 31 వ అంశంలోని అన్ని ప్రాజెక్టులకు సంబంధించి ప్రజా సంప్రదింపులను జాతీయ పార్కు లేక సంరక్షణ కేంద్రం లేక పగడపు దిబ్బ లేక జీవావరణ సున్నిత ప్రాంతాలు కలిగిన జిల్లాలకు పరిమితం చేయాలి.

(3) ప్రజల సమక్షంలో ప్రజా సంప్రదింపులు అవసరమైన సందర్భంలో అనుబంధం-I లో నిర్దేశించిన నమూనాలో వాటికి వర్తించే విధంగా ఆ ప్రాంత అధికారపరిధి కలిగిన సంబంధిత ఎస్ పి సి బి లేక యు టి పి సి సి సభ్య-కార్యదర్శికి ప్రాజెక్టు ప్రతిపాదకుడు అభ్యర్థన పత్రం సమర్పించాలి. దీనికి ఆంగ్లంలో తయారుచేసిన ముసాయిదా ఇ ఐ ఏ నివేదిక 10 వాస్తవ(హార్డ్) ప్రతులు మరియు సాఫ్ట్ (ఎలక్ట్రానిక్) ప్రతి మరియు ఆంగ్ల మరియు రాష్ట్ర లేక కేంద్ర పాలిత ప్రాంత అధికార లేదా ప్రాంతీయ భాషలో రూపొందించిన ఇ ఐ ఏ నివేదిక సారాంశ వాస్తవ ప్రతులు కనీసం పదింటిని జతచేయాలి.
(4) ఒకవేళ ప్రాజెక్టు ప్రాంతం ఒకటికంటే ఎక్కువ జిల్లాలు లేక రాష్ట్రాలు లేక కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించి ఉంటే ప్రక్రియను అనుసరించి ప్రజల ప్రత్యక్ష సమావేశ నిర్వహణకోసం ప్రాజెక్టు ప్రతిపాదకుడు సంబంధిత ఎస్ పి సి బి లేక యు టి పి సి సి లకు విడివిడిగా అభ్యర్థన పత్రాలు సమర్పించాలి.
(5) అనుబంధం-I లోని ప్రక్రియను అనుసరించి ప్రాజెక్టుకు సంబంధించిన నిర్దిష్టమైన ప్రజా సంప్రదింపును నిర్వహించాలి.
(6) ప్రాజెక్టు ప్రతిపాదకుని అభ్యర్థన స్వీకరించిన నలభై పనిదినాలలోగా సంబంధిత నియంత్రణ మండలికి ప్రజల ప్రత్యక్ష సమావేశ ఉత్తర్వుల సమర్పణతో సహా ప్రజా సమావేశాన్ని ఎస్ పి సి బి లేక యు టి పి సి సి పూర్తిచేయాలి.
(7) ఒకవేళ పైన చెప్పిన విధంగా సంబంధిత ఎస్ పి సి బి లేక యు టి పి సి సి గడువులోపుగా ప్రజా సమావేశ నిర్వహణ పూర్తి చేయని పక్షంలో ప్రకటనలో వివరించినవిధంగా నియంత్రణ మండలి అదనంగా మరొక నలభై పనిదినాల గడువు విధిస్తూ తనకు దిగువస్థాయి కాని ఏదైనా సంస్థ లేక మండలికి ఈ కార్యక్రమ నిర్వహణను అప్పగించవచ్చు.

(8) ఒకవేళ సబ్-క్లాజ్ (7) ద్వారా నియమించబడిన పైన చెప్పిన ప్రజా సంస్థ లేక మండలి స్థానిక పరిస్థితులవల్ల ప్రజా సమావేశాల నిర్వహణ ద్వారా స్థానికుల స్వేచ్ఛాభావప్రకటనకు అనుకూల పరిస్థితులు లేవని సంబంధిత నియంత్రణ మండలికి నివేదించినట్లయితే వాస్తవ పరిస్థితులను సవివరంగా సంబంధిత నియంత్రణ మండలికి నివేదించాలి. ఆ నివేదికను పరిశీలించి మరియు ఇతర మార్గాలలో సేకరించిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా సంబంధిత అంశంలో ప్రజా సంప్రదింపులో ప్రజా సమావేశాన్ని చేర్చకూడదని నియంత్రణ మండలి నిర్ణయించవచ్చు.

(9) ప్రజా సమావేశం కోసం లిఖిత పూర్వక అభ్యర్థన స్వీకరించిన పది రోజులలోగా నిర్దేశిత నమూనాలో పూర్తిచేసిన దరఖాస్తుప్రతి తో పాటు దరఖాస్తుదారుడు తయారుచేసే ఈ ఐ ఏ నివేదిక సారాంశాన్ని ఆన్ లైన్లో అందుబాటులో ఉంచడం ద్వారా ప్రాజెక్టు యొక్క పర్యావరణ సంబంధ విషయాలలో న్యాయపరమైన అంశాలను లేవనెత్తే సంబంధిత ఇతర వ్యక్తుల అభిప్రాయ సేకరణకు సంబంధిత ఎస్ పి సి బి లేక యు టి పి సి సి అటువంటి సంబంధిత వ్యక్తుల అభిప్రాయాలను రాతపూర్వకంగా ఆహ్వానించాలి. దరఖాస్తులో వివరించిన బహిరంగపరచకూడని లేక మేధో సంపద హక్కుకు సంబంధించిన న్యాయగత వ్యక్తిగత సమాచారం ఆన్ లైన్లో ఉంచరాదు. సంబంధిత నియంత్రణ మండలి ప్రాజెక్టు గురించిన విస్తృత ప్రచారం కోసం తగిన ఇతర మాధ్యమాలను కూడా ఉపయోగించవచ్చు. నియంత్రణ మండలి ఎవరైనా సంబంధిత వ్యక్తుల లిఖిత పూర్వక అభ్యర్థన ఆధారంగా తనిఖీ కోసం ముసాయిదా ఇ ఐ ఏ నివేదికను గుర్తించిన ప్రదేశంలో కార్యాలయ సాధారణ పని సమయాలలో ప్రజా సమావేశం జరిగే తేదీ వరకు అందుబాటులో ఉంచాలి. ప్రజా సంప్రదింపులలో వచ్చిన అన్ని అభిప్రాయాలను అందుబాటులో ఉన్న వేగవంత మాధ్యమాలద్వారా ప్రాజెక్టు ప్రతిపాదకునికి పంపించాలి.

(10) ప్రజా సంప్రదింపులు పూర్తిచేసిన తరువాత ప్రజా సమావేశ ఉత్తర్వుల ప్రతిని కూడా ప్రాజెక్టు ప్రతిపాదకునికి అందించాలి. ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఈ ప్రక్రియలోని అభిప్రాయాలద్వారా లేవనెత్తిన భౌతిక పర్యావరణ ఆందోళనలను అన్నింటినీ పరిష్కరించాలి. మరియు సమస్యా పరిష్కార ప్రణాళికలతో సహా అవసరమైన మార్పులను ముసాయిదా ఇ ఐ ఏ నివేదికలోనూ మరియు ఇ ఎం పి లోనూ నమోదు చేయాలి. అలా మార్పులు చేసిన తుది ఇ ఐ ఏ నివేదికను ప్రాజెక్టు ప్రతిపాదకుడు సమీక్షకోసం సంబంధిత నియంత్రణ మండలికి సమర్పించాలి.

**15. సమీక్ష:-**

(1) ప్రాజెక్టు ప్రతిపాదకుడు సమర్పించిన దరఖాస్తును సంబంధిత నియంత్రణ సంఘం నిర్దేశించిన టి ఓ ఆర్ కు అనుగుణంగా దరఖాస్తు స్వీకరించిన పదిహేను పనిదినాలలోపు కచ్చితంగా పరిశీలించాలి. దరఖాస్తులోని లోపాల గురించి ఆన్ లైన్ ద్వారా తెలియజేయాలి. అలాగే అన్నీ సరిగా పూర్తిచేసిన దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా ఆమోదించాలి.

(2) వర్గం 'బి2' లోని అంశాలకు తప్ప షెడ్యూలులోని అంశంలో ప్రత్యేకంగా స్పష్టం చేస్తే తప్ప నియంత్రణ మండలి అనుమతించిన ప్రతి దరఖాస్తును సమీక్షా సంఘానికి సమర్పించాలి. అంతేకాక దానికి సంబంధించిన సమీక్ష దరఖాస్తు స్వీకరించిన నలభై అయిదు పనిదినాలలో పూర్తిచేయాలి. సమీక్షాసంఘ సూచనలను సమావేశ తీర్మానాల రూపంలో సంబంధిత నియంత్రణ మండలి ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి.

(3) కేటగిరీ 'బి2' కు సంబంధించిన ప్రతి దరఖాస్తు విషయంలోనూ షెడ్యూలులోని అంశంలో ప్రత్యేకంగా ప్రస్తావిస్తే తప్ప నియంత్రణ మండలి ఆమోదించిన దరఖాస్తులకు ఆ ప్రాజెక్టులకు వర్తించే ప్రమాణ నియమాల అనుబంధంతో దరఖాస్తు చేసిన పదిహేను పనిదినాలలో ఆన్ లైన్ విధానంద్వారా ముందస్తు-ఇసి జారీ చేయాలి. ఒకవేళ దరఖాస్తును తిరస్కరిస్తే, కారణాలను తెలియజేయాలి

(4) ఈ ప్రకటనలోని క్లాజు 15 యొక్క సబ్-క్లాజ్ (2) కు సంబంధించిన అంశాల సమీక్షను సమీక్షా సంఘం అవసరమైన వివరణలకోసం ప్రతిపాదకునితో వ్యక్తిగతంగాగాని లేక మండలి సంచాలకుని స్థాయికి తగ్గని అతని అధికార ప్రతినిధినితో గాని లేక వీడియో కాన్ఫరెన్సు మాధ్యమం ద్వారా కానీ పారదర్శక ప్రక్రియతో నిర్వహించాలి. ప్రాజెక్టు ప్రతిపాదకుడు సంఘం నిర్వహించే సమీక్షా సమయంలో ఇ ఐ ఏ నివేదిక తయారీలో పాల్గొన్న ఇ ఐ ఏ సమన్వయకర్త మరియు ఫంక్షనల్ ఏరియా నిపుణుని (ల) సహాయం తీసుకోవచ్చు. చివరగా సమీక్షా సంఘం విస్పష్ట నియమ నిబంధనలతో ముందస్తు-ఇసి మంజూరుకు కానీ లేక ముందస్తు-ఇసి తిరస్కరణకు కానీ అందుకు కారణాలతో సహా తమ వర్గీకృత సిఫార్సులను సంబంధిత నియంత్రణ మండలికి అందజేస్తుంది.

(5) ఒకవేళ ఏదైనా ప్రాజెక్టును ముందస్తు-ఇసి మంజూరుకు సిఫార్సు చేసినట్లయితే సంబంధిత తీర్మానాలలో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు మరియు నిబంధనల జాబితా ఉండాలి. ఒకవేళ తిరస్కరణకు సిఫార్సు చేస్తే అందుకు కారణాలను కూడా స్పష్టంగా తెలియజేయాలి.

(6) సమీక్షా సంఘం నిర్వహించే సమావేశపు తేదీ గురించి ప్రతిపాదన పరిగణన గురించి మరియు సమావేశ చర్చనీయ అంశాల గురించి ఆన్ లైన్ విధానం ద్వారా కనీసం పది రోజుల ముందు ప్రాజెక్టు ప్రతిపాదకునికి తెలియజేయాలి.

(7) నూతన విషయాలు సమీక్షా సంఘం దృష్టికి రావడం మరియు ప్రాజెక్టు ప్రతిపాదకుని నుంచి అదనపు అధ్యయనం అనివార్యమైతే తప్ప సమీక్ష సమయంలో సమీక్షా సంఘం తాజా అధ్యయనాలను కోరరాదు. ఈ అంశాలు అన్నీ సమావేశ తీర్మానాల్లో స్పష్టంగా ప్రతిఫలించాలి.

(8) షెడ్యూలులోని 42 వ అంశం యొక్క కాలమ్ (4) లోని ప్రాథమిక హరిత భవన ధ్రువపత్రం కలిగిన ప్రాజెక్టుల విషయంలో ప్రతిపాదనలను ప్రాథమ్యాలను బట్టి పరిగణించాలి.

(9) తీవ్ర కాలుష్య ప్రాంతాలు, ప్రమాదకర కాలుష్య ప్రాంతాలు, ఇతర ప్రాంతాలలో నూతన ప్రాజెక్టుల రూపకల్పన; ప్రాజెక్టుల విస్తరణ; ప్రాజెక్టుల ఆధునికీకరణ విషయాలలో కార్పొరేట్ పర్యావరణ బాధ్యతకు సంబంధించిన మార్గదర్శకాలను మంత్రిత్వశాఖ ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది.

(10) ప్రతిపాదనలను సమీక్షా సంఘం సమావేశ తీర్మానాలు వెలువరించిన పదిహేను పనిదినాల లోపు తుది నిర్ణయంకోసం ఆధికారిక మండలికి సమర్పించాలి.

(11) ఆధికారిక మండలి పదిహేను పనిదినాలలోపు తుది నిర్ణయం తీసుకోవాలి.

16. **ఆధునికీకరణ కోసం ముందస్తు పర్యావరణ అనుమతుల మంజూరు ప్రక్రియ:-**

(1) షెడ్యూలులో పొందుపరచిన ప్రాజెక్టుల విషయంలో వాటికి వర్తింపును బట్టి ప్రస్తుత ప్రాజెక్టు ప్రాంగణంలో లేక గనుల కౌలు ప్రాంతంలో ఆధునికీకరణకోసం ముందస్తు-ఇసి కోరే అన్ని దరఖాస్తులు దిగువ పట్టికలో తెలిపిన అవసరమైన గణాంకాల ఆధారంగా పరిగణింపబడతాయి:

| **దశ** | **ఆధునికీకరణ ద్వారా ఆశించిన ఉత్పత్తిలో అభివృద్ధి** | **ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు రూపంలో ఫారం** | **పరిధి యొక్క అవసరం** | **సవరించిన ఇ ఐ ఏ నివేదిక అవసరం** | **సవరించిన ఇ ఎం పి అవసరం** | **సమీక్షా సంఘానికి సమర్పించే అవసరం** | **ప్రజా సంప్రదింపుల అవసరం** |
|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) |
| I | ఉత్పత్తి సామర్థ్యాల పెంపు లేకుండా ఆధునికీకరణ | ఫారం-2 | లేదు | లేదు | లేదు | లేదు | లేదు |
| II | 10 శాతం వరకు | ఫారం-2 | లేదు | లేదు | ఉన్నది | లేదు | లేదు |
| III | 10 శాతం కంటే ఎక్కువ మరియు 25 శాతం కంటే తక్కువ | ఫారం-2 | లేదు | లేదు | ఉన్నది | ఉన్నది | లేదు |
| IV | 25 శాతం కంటే ఎక్కువ మరియు 50 శాతం కంటే తక్కువ | ఫారం-2 | లేదు | ఉన్నది | ఉన్నది | ఉన్నది | లేదు |
| V | 50 శాతం కంటే ఎక్కువ | ఫారం-1 | ఉన్నది | ఉన్నది | ఉన్నది | ఉన్నది | ఉన్నది ( 14 వ క్లాజ్ ప్రకారం) |

(2) ఈ క్లాజ్ లోని సడలింపులను పరిగణించకుండా ప్రాజెక్టుకు మంజూరు చేసిన తాజా ముందస్తు ఇసి( విస్తరణ వర్గానికి సంబంధించిన ముందస్తు ఇసి తో కలుపుకొని) ను బట్టి గణాంకాలకు అనుగుణమైన అవసరాలు ఉత్పత్తి సామర్థ్యంలో సంచిత పెరుగుదలకు అనువర్తిస్తాయి.

ఉదా: ఒకవేళ ఉత్పత్తి సామర్థ్యం 'X' యూనిట్లకోసం ముందస్తు-ఇసి మంజూరు చేసినట్లయితే, ఆధునికీకరణ నిమిత్తం ముందస్తు-ఇసి మంజూరు కోసం దరఖాస్తు దిగువ తెలిపిన వివిధ దశలలో స్వీకరించబడుతుంది:-

ముందస్తు-ఇసి (1/1/2016 వ తేదీన మంజూరు అయ్యిందని అనుకుంటే)

ఉత్పత్తి సామర్థ్యం : X

| క్రమం | సంచిత ఉత్పత్తి | తేదీ | అనువర్తించే దశ | స్థితి | కారణం |
|---|---|---|---|---|---|
| 1 | X | | I | --- | ఉత్పత్తి సామర్థ్యం పెంపు లేకుండా ఆధునికీకరణ |
| 2 | 1.1 X వరకు | 1/12/2020 | II | 1 వ ఆధునికీకరణ | 1.1. X అనేది నూతన ఉత్పత్తి( X: ముందస్తు -ఇసి మంజూరైనప్పటి ఉత్పత్తి స్థాయి) |
| 3 | 1.2 X వరకు | 1/06/2021 | III | 2 వ ఆధునికీకరణ | ముందస్తు-ఇసి మంజూరైన ఉత్పత్తి సామర్థ్యాని(X)కి 1.2 రేట్లు అయిన నూతన ఉత్పత్తి. ఇది ప్రతిపాదిత ఉత్పత్తి 1.1 X(ఇది ఒకటవ ఆధునికీకరణలో అనుమతి పొందినది) యొక్క 10% శాతం కంటే తక్కువ అనేది. |
| 4 | 1.4 X వరకు | 1/06/2022 | IV | 3 వ ఆధునికీకరణ | ముందస్తు-ఇసి మంజూరైన ఉత్పత్తి సామర్థ్యం (X)కంటే 1.4 రెట్లు ఎక్కువ అయిన నూతన ఉత్పత్తి. ఇది ప్రతిపాదిత ఉత్పత్తి 1.2 X (ఇది రెండవ ఆధునికీకరణలో అనుమతి పొందినది) యొక్క 25% కంటె తక్కువ అనేది వాస్తవ దూరం. |

(3) అయినప్పటికీ (V) వ దశకు సంబంధించి జారీ చేసే ముందస్తు-ఇసి ని 'విస్తరణ' కేటగిరి ద్వారా మంజూరైనట్లు భావించాలి.

(4) సబ్-క్లాజ్ (2) లోని నిబంధనలు వర్తించని ప్రాజెక్టులు-

(a) ఆధునికీకరణ వల్ల కేటగిరి 'బి1' లేక కేటగిరి 'ఏ' గా మార్పు చెందిన కేటగిరి 'బి2' కి సంబంధించినవి; మరియు

(b) ఇ ఐ ఏ ప్రకటన(ల) ద్వారా ప్రజా సమావేశం నిర్వహించవలసి ఉన్నప్పటికీ ప్రాజెక్టు జీవిత కాలంలో ప్రజా సమావేశాలను నిర్వహించనివి;

(5) ఉత్పత్తి సామర్థ్యం పెంపుదల కోరని లేక ఇంతకుముందు మంజూరుచేసిన ముందస్తు-ఇసి ఆధారంగా 10 శాతం వరకు ఉత్పత్తి సామర్థ్యం పెంపుదల కోరే ప్రతిపాదనల నిమిత్తం ముందస్తు-ఇసి కోసం దరఖాస్తులను నియంత్రణ మండలి అనుమతితో ఆన్ లైన్ లో జారీ చేయాలి.

(6) అంతకుముందు మంజూరు చేసిన ముందస్తు-ఇసి ని అనుసరించి 10 నుంచి 50 శాతం వరకు ఉత్పత్తి సామర్థ్య పెంపుదలను కోరే ప్రతిపాదనల నిమిత్తం ముందస్తు-ఇసి కోసం సమర్పించే దరఖాస్తులను స్వీకరించిన నలబై అయిదు పనిదినాలలో పరిశీలించాలి. మరియు వాటి ముందస్తు-ఇసి మంజూరు కోసం సమీక్షించాలి.

(7) పై పట్టికలోని సబ్-క్లాజ్ (1) యొక్క కాలమ్ (5) మరియు కాలమ్ (6) కు అవసరమైన ఇ ఐ ఏ మరియు ఇ ఎం పి కి బదులుగా వాయు(కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1981 లేక జల( కాలుష్య నివారణ మరియు నియంత్రణ) చట్టం, 1974 ద్వారా నియమించబడిన సాంకేతిక సంఘం సూచనలను అనుసరించి ఎస్ పి సి బి లేక యు టి పి సి సి జారీ చేసే 'కాలుష్య భారం పెరగలేదు' అనే ధ్రువపత్రాన్ని కూడా పరిగణించవచ్చు.

**17. ముందస్తు పర్యావరణ అనుమతి మంజూరు లేక తిరస్కరణ:-**

(1) నియంత్రణ మండలి సమీక్షా సంఘం సూచనలను పరిగణించాలి. మరియు సమీక్షా సంఘ సమావేశ తీర్మానాలను ముప్పై పనిదినాలలోపుగా లేక దిగువ తెలిపినవి తప్ప అవసరమైన అన్ని ధ్రువపత్రాలు కలిగిన పూర్తి దరఖాస్తు స్వీకరించిన తేదీ నుంచి తొంబై పనిదినాలలోపుగా ప్రాజెక్టు ప్రతిపాదకునికి తెలియజేయాలి.

(2) నియంత్రణ మండలి సాధారణంగా సమీక్షా సంఘ సూచనలను ఆమోదిస్తుంది. ఒకవేళ నియంత్రణ మండలి సమీక్షా సంఘ సూచనలను ఆమోదించనట్లయితే అందుకు కారణాలను వివరిస్తూ సమీక్షా సంఘ సమావేశ తీర్మానపు తేదీనుంచి నలబై అయిదు పనిదినాలలోగా పునస్సమీక్షించమని సమీక్షా సంఘాన్ని కోరవచ్చు. అదే సమయంలో ఈ నిర్ణయాన్ని గురించి ఆన్ లైన్ మాధ్యమం ద్వారా దరఖాస్తుదారునికి కూడా తెలియజేయాలి. సమీక్షా సంఘం నియంత్రణ మండలి గమనికలను పరిశీలించి దానిపై తమ అభిప్రాయాలను నలబై అయిదు పనిదినాలలోపుగా తెలియజేయాలి. సమీక్షా

సంఘు అభిప్రాయాలను పరిగణించిన పిమ్మట నియంత్రణ మండలి తీసుకునేదే తుది నిర్ణయం. ఈ నిర్ణయాన్ని నియంత్రణ మండలి ముప్పై పనిదినాలలోపుగా ప్రాజెక్టు ప్రతిపాదకునికి తెలియజేయాలి.

(3) ఒకవేళ తుది నిర్ణయాన్ని నియంత్రణ మండలి సబ్-క్లాజ్ (2) లో నిర్దేశించిన కాలం లోపుగా దరఖాస్తుదారునికి తెలియజేయకపోయినట్లయితే సమీక్షా సంఘం చేసిన తుది సూచనల ఆధారంగా నియంత్రణ మండలి ముందస్తు-ఇసి మంజూరు చేసినట్లుగానీ తిరస్కరించినట్లుగానీ భావించాలి.

(4) పై సబ్-క్లాజ్ (2) లో నియంత్రణ మండలి నిర్ణయం కోసం నిర్దేశించిన గడువు ముగిసిన తరువాత నియంత్రణ మండలి నిర్ణయం మరియు సమీక్షా సంఘం యొక్క తుది సూచనలు ప్రభుత్వ ధ్రువపత్రాలు అవుతాయి.

(5) వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లేక పరిధి లేక సమీక్ష లేక సంబంధిత నియంత్రణ మండలి నిర్ణయం కంటే ముందు దిగువ తెలిపినవి తప్ప ఇతర నియంత్రణ సంఘాలు లేక మండళ్ళ నుంచి అనుమతులు అవసరం లేదు:-

(a) గనుల పథకాల విషయంలో గనుల తవ్వకాల ప్రణాళికకు ఆధికారిక మండలి అనుమతి;

(b) అటవీ(సంరక్షణ) చట్టం, 1980 ( 1980 చట్టం సంఖ్య 6) ద్వారా పథకానికి సంబంధించిన అటవీభూమి మళ్లింపునకు సంబంధించిన విధాన అనుమతి.

(c) ఒకవేళ పథకం సి ఆర్ జెడ్ లేక ఐ సి ఆర్ జెడ్ ప్రాంతాలలో ఉన్నట్లయితే రాష్ట్ర లేక కేంద్రపాలిత తీర ప్రాంత నిర్వహణ మండలి సిఫార్సులు; మరియు

(d) ముందస్తు-ఇసి నిమిత్తం పరిగణించే ప్రతిపాదనకు పూర్తి స్థల సేకరణ ముందస్తు-అవసరం కాదు. ఒకవేళ ప్రాజెక్టు ప్రాంతాని(ల)కి అవసరమయ్యే భూమిని ప్రభుత్వ ప్రమేయంతో సేకరించేటట్లయితే భూసేకరణ కోసం కాలానుగుణంగా సవరించే భూ సేకరణ, పునరావాసం మరియు పున:స్థిరీకరణ చట్టం, 2013( 2013 యొక్క చట్టం సంఖ్య 30) లోని నిర్దేశాల ప్రకారం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగం జారీచేసిన ప్రాథమిక ప్రకటన ప్రతి అవసరం. ఒకవేళ ప్రైవేటు యజమానులతో సంప్రదింపుల ద్వారా భూమి సేకరించినట్లయితే ప్రతిపాదిత ప్రాజెక్టు కోసం భూమి అమ్మకానికి ఆమోదాన్ని తెలిపే విశ్వసనీయ ధ్రువపత్రం అవసరం. మైనింగ్ ప్రాజెక్టుల విషయంలో 'ఉద్దేశపు లేఖ' విశ్వసనీయ ధ్రువపత్రంగా పరిగణించబడుతుంది.

(6) ఇ ఐ ఏ లేక ఇ ఎం పి నివేదికతో సహా పరిధికి లేక సమీక్షకు లేక నిర్ణయానికి ఆధారమైన దరఖాస్తు ప్రాజెక్టు ప్రతిపాదకుడు లేక ఏ సి ఓ లేక ఇ ఐ ఏ సమన్వయకర్త లేక క్షేత్ర ప్రాంత నిపుణుడు సమాచార గోప్యత మరియు/లేక అసత్యపు లేక అవాస్తవం లేక తప్పుదారి పట్టించే సమాచారం లేక గణాంకాలను సమర్పించడం మొదలైనవాటికి పాల్పడితే దరఖాస్తు తిరస్కరించబడుతుంది. మరియు ఆ ఆధారాలతో మంజూరైన వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లు కూడా రద్దుచేయబడతాయి.

దరఖాస్తు తిరస్కరణ మరియు ఆ ఆధారాలతో అప్పటికే మంజూరైన వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి రద్దుల గురించి ప్రాజెక్టు ప్రతిపాదకుని వ్యక్తిగత అభిప్రాయం సేకరించిన తరువాత సహజ న్యాయ సూత్రాలను అనుసరించి నియంత్రణ మండలి నిర్ణయిస్తుంది.

(7) ఇ ఐ ఏ నివేదిక తయారీలో పాల్గొన్న/భాగస్వామి అయిన ప్రాజెక్టు ప్రతిపాదకుడు లేక ఏ సి ఓ లేక ఇ ఐ ఏ సమన్వయకర్త లేక ఫంక్షనల్ ఏరియా నిపుణుడు అసత్యం లేక అవాస్తవం లేక తప్పుదారి పట్టించే సమాచారం లేక గణాంకాలు సమర్పించినట్లు విచారణలో తేలినట్లయితే సంబంధిత వ్యక్తులపై వ్యక్తిగతంగా కానీ లేక ఆ ప్రాజెక్టును నిషిద్ధ జాబితాలో చేర్చడం ద్వారా కానీ మంత్రిత్వశాఖ తగిన చర్యలు తీసుకుంటుంది.

(8) ప్రాజెక్టు లేక కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం మంజూరుచేసిన ఏదైనా లీజు లేక లైసెన్సు లేక హక్కు లేక అనుమతి లేక అధికారం ఒకవేళ దిగువ తెలిపిన అంశాలనుబట్టి ఆ పథకం ఇతరులకు లేక బిడ్డింగులో విజయం సాధించిన వారికి మంజూరైనప్పటికీ చట్టాన్ని అనుసరించి న్యాయస్థాన లేక ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఆ లీజు లేక లైసెన్సు లేక హక్కు లేక అనుమతి లేక అధికారం రద్దు అవుతాయి. అవి:

(a) **ఆ సమయంలో అమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారా పైన చెప్పిన విషయానికి సంబంధించి నిర్దిష్ట శాసనం:** అటువంటి చట్టంలోని అంశాలు అనువర్తిస్తాయి; మరియు

(b) **ఆ సమయంలో అమలులో ఉన్న ఏదైనా చట్టం ద్వారా పైన చెప్పిన విషయానికి సంబంధించి నిర్దిష్ట శాసనం లేదు:** న్యాయపరమైన హక్కు కలిగిన వ్యక్తి లేక చట్టప్రకారం ప్రభుత్వం ఎంపిక చేసిన బిడ్డింగు లో విజయం సాధించిన పోటీదారు ప్రకటన యొక్క అనుబంధం –VI లో ఇచ్చిన ఫారం-6 తో ముందస్తు-ఇసి కోసం దరఖాస్తు చేయాలి. అటువంటి దరఖాస్తులను అన్నింటినీ ప్రస్తుత ఇ ఐ ఏ నివేదిక మరియు మునుపు మంజూరైన ముందస్తు-ఇసి ని పరిగణించి సమీక్షా సంఘం పరిశీలించాలి. సమీక్షా సంఘం మొదట మంజూరైన దానిలోని కాలపరిమితి, నియమ నిబంధనలను బట్టి ముందస్తు-ఇసి మంజూరుకు సిఫార్సు చేయాలి. అయినప్పటికీ సమీక్షాసంఘం అవసరమని భావించిన ఆయా ప్రాజెక్టులకు సందర్భానుసారంగా నిర్దిష్ట అదనపు నిబంధనలను కూడా విధించవచ్చు.

18. **ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లో సవరణ:-**

(1) ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపికి సంబంధించిన నియమ నిబంధనలలో ఏవైనా మార్పులకు ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఆన్ లైన్ లో ఆధికారిక పోర్టల్ లోని ఫారం-4 లో సంబంధిత నియంత్రణ మండలికి దరఖాస్తు చేసుకోవాలి.

(2) ముందస్తు-ఇసి లోని సవరణలకోసం చేసుకున్న దరఖాస్తులు అన్నీ దరఖాస్తు చేసిన తేదీనుంచి నలభై ఐదు పనిదినాలలోపు సమీక్షా సంఘం పరిశీలించి, ముందస్తు-ఇసిలో సవరణల సూచనల కోసం సమీక్షించాలి.

(3) ముందస్తు-ఇసిలో సవరణల కోసం చేసే దరఖాస్తులు అన్నింటినీ దరఖాస్తు చేసిన తేదీ నుంచి ఇరవై పనిదినాల లోపు నియంత్రణ మండలి పరిశీలించాలి. మరియు దాని ఆధారంగా ముందస్తు-ఇసిలో సవరణలు జారీ చేయాలి.

(4) ప్రజా సంప్రదింపు లేక ముందస్తు-ఇసి జారీ అనంతరం ఏదైనా ప్రాజెక్టు ప్రాంతంలో జరిగే మార్పును సమీక్షాసంఘం స్వల్పమైనదిగా సంతృప్తి చెంది, ఇ ఐ ఏ నివేదికలో మార్పు అవసరంలేదని భావిస్తే తప్ప ప్రక్రియ ప్రకారం అది నూతన ప్రతిపాదనగా భావించబడి సరికొత్తగా సమీక్ష అవసరం అవుతుంది. సమీక్షా సంఘం సూచనలతో నియంత్రణ మండలి ముందస్తు-ఇసి లో సవరణలను జారీ చేస్తుంది.

(5) గరిష్ఠ ఉత్పత్తి సామర్థ్యం, గనుల లీజు ప్రాంతం, గనుల మూసివేత పరిస్థితులలో మార్పు లేనంతకాలం ప్రాజెక్టు ప్రతిపాదకుడు సమర్పించిన స్వభావం మరియు మంజూరైన ముందస్తు-ఇసి లో చెప్పిన విధంగా ఉపశమన చర్యల పరిధి, నిర్దేశ సమయంలో జరిగే తవ్వకాల పరిమాణానికి సంబంధించి ప్రాజెక్టు ప్రతిపాదకుడు ముందస్తు-ఇసి లో అనుమతించిన గరిష్ఠ ఉత్పత్తి సామర్థ్యంతో ఉత్పత్తి చేయవచ్చు. అంతేగాక గనుల తవ్వకాల కార్యకలాపాల క్రమంలో మార్పు కూడా అనుమతించబడుతుంది. ఏమైనప్పటికీ ప్రాజెక్టు ప్రతిపాదకుడు అటువంటి నిర్దేశిత/కాలానుగుణ ఉత్పత్తి లో మార్పు మరియు/లేక సంబంధిత ఉపశమన చర్యలతో కూడిన కార్యకలాపాల క్రమంలో మార్పును కాలానుగుణ అంగీకార నివేదికలో పొందుపరచాలి. అయితే ఉత్పత్తి పరిమాణానికి సంబంధించి అవసరమైన ఉపశమన చర్యల విషయంలో లేక కార్యకలాపాల క్రమంలో అవసరమైన మార్పుల విషయంలో ప్రాజెక్టు ప్రతిపాదకుడు విఫలమైతే అది 'అమలుపరచకపోవడంగా' పరిగణించబడుతుంది. ప్రాజెక్టు ప్రతిపాదకుడు తగిన చర్యలకు బాధ్యుడవుతాడు.

(6) ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరైన ఇతర ప్రాజెక్టుల విషయంలో యూనిట్ల స్వరూపంలో మార్పు లేక పరికరాలు లేక యంత్ర సామగ్రి మొత్తం అనుమతించిన సామర్థ్యం లో మార్పు లేకపోవడం వంటి వాటికోసం వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లో సవరణ అవసరం లేదు.

(7) డ్యాం ఎత్తు మరియు ముంపు ప్రాంత పెంపుదల లేకుండానే సాగు పరిధి ప్రాంత అభివృద్ధికి దోహదపడే, పర్యావరణ ప్రయోజనకారులైన (ఉదా: వరద నీటి పారుదల నుంచి బిందు సేద్యం మొదలైన), నీటి పారుదల సాంకేతిక పద్ధతులలో మార్పులు చేసినట్లయితే... ఈ ప్రాజెక్టుకు వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి కి సవరణ అవసరం లేదు.

19. **ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతి చెల్లుబాటు:-**

(1) వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపిల చెల్లుబాటు కాలానికి సంబంధించి ప్రాజెక్టులో మూడు దశలు ఉంటాయి:

(a) నిర్మాణ లేక స్థాపన దశ;

(b) కార్యకలాపాలు జరిగే దశ; మరియు

(c) అనావశ్యక లేక సమాపక లేక నాశన దశ

(I) **నిర్మాణ లేక స్థాపన దశ**: నిర్మాణ లేక స్థాపన దశ అంటే నియంత్రణ మండలి మంజూరు చేసిన వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరైనప్పటినుంచి మొదలైనకాలం:-

(a) నిర్మాణ రంగ ప్రాజెక్టులైతే (షెడ్యూలు లోని 42 మరియు 43 అంశాలు)....వేటికైతే ముందస్తు-ఇసి లేదా ముందస్తు-ఇపి కోసం దరఖాస్తు చేసి; నిర్మాణ కార్యకలాపాలు పూర్తి అయ్యాయో; మరియు/లేదా

(b) ఉత్పత్తి కార్యక్రమాలు ప్రారంభం కావడం సహా ప్లాంటు మరియు యంత్రాంగం స్థాపన పూర్తయిన అన్ని అంశాలలోనూ (షెడ్యూలు లోని 1, 42 మరియు 43 కాకుండా) వేటికైతే ముందస్తు-ఇసి లేదా ముందస్తు-ఇపి కోసం దరఖాస్తు చేశారో,

(c) సమీక్షా సంఘం అంచనావేసిన యాభై సంవత్సరాల గరిష్ఠకాలం లేక తవ్వకం లీజు చెల్లుబాటు కాలం ఏది ముందు పూర్తి అయితే అది ప్రాజెక్టు జీవితకాలం

**నిర్మాణం మరియు/లేక స్థాపన దశ కోసం ముందస్తు-ఇసి చెల్లుబాటు అయ్యే కాలం:**

(d) **గనుల తవ్వకాల ప్రాజెక్టులు**: ప్రాజెక్టు జీవనకాలం వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరైన తేదీనుంచి పది సంవత్సరాలలోపు మైనింగు పనులు ప్రారంభించి నట్లయితే సమీక్షా సంఘం నిర్ణయించిన మేరకు గరిష్ఠంగా యాభై ఏళ్ళు; లేక మైనింగు లీజు చెల్లుబాటు అయ్యే కాలపరిమితి వరకు; ఈ రెండింటిలో ఏది ముందు అయితే అది.

(e) **నదీతీర ప్రాజెక్టులు ( షెడ్యూలులోని 3 వ అంశం) లేక నీటి పారుదల ప్రాజెక్టులు ( షెడ్యూలులోని 4 వ అంశం) లేక అణు విద్యుత్తు ప్రాజెక్టులు మరియు అణు ఇంధన ప్రాసెసింగ్ (షెడ్యూలులోని 6 వ అంశం):** పదిహేను సంవత్సరాలు;

(f) **ఇతర అన్ని ప్రాజెక్టులు**: పది సంవత్సరాలు.

పైన చెప్పినట్లు వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి యొక్క చెల్లుబాటు కాలాన్ని లెక్కించేటప్పుడు పరిశ్రమల దివాలా తీర్మాన ప్రక్రియ, జాతీయ పరిశ్రమల న్యాయ ట్రిబ్యునల్ పరిశీలనలో ఉన్న కాలాన్ని లేక ఇతర ట్రిబ్యునల్ లేక న్యాయస్థానం, ప్రాజెక్టు యొక్క నిర్మాణం మరియు/లేక స్థాపనపై నిషేధం లేక ఆంక్షలు విధించిన విరామకాలాన్ని లేక ఏదైనా మండలి విధించిన మారటోరియం కాలాన్ని మూడేళ్ళ గరిష్ఠ కాలపరిమితికి లోబడి మినహాయించాలి.

II. **కార్యాచరణ దశ**: ప్రస్తుత ప్రకటన యొక్క 19 వ క్లాజ్ లోని సబ్-క్లాజ్ (2) మరియు(3) ప్రకారం ఒకవేళ నిర్మాణం మరియు/లేక స్థాపన ఏదైతే అది నిర్దిష్టమైన చెల్లుబాటుకాలంలో పూర్తిచేయకపోతే కార్యాచరణ దశ యొక్క చెల్లుబాటు రద్దు అవుతుంది. ప్రస్తుత ప్రకటన యొక్క 19వ క్లాజ్ లోని సబ్-క్లాజ్(2) ను బట్టి మైనింగు విషయంలో తప్ప పథకాల కార్యాచరణ దశ కోసం వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి ల చెల్లుబాటు విధానం:

(a) మిగిలిన ప్రాజెక్టు జీవనకాలం శాశ్వతం;

(b) పూర్తి అయిన ప్రాజెక్టు దృష్ట్యా పైన చెప్పినట్లు నిర్దేశించిన కాలంలోపల కేవలం పాక్షికంగా అమలుచేసిన ప్రాజెక్టు యొక్క భాగానికి సంబంధించిన మిగిలిన జీవనకాలం శాశ్వతమైనదిగా పరిగణించబడుతుంది.

(2) ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి చెల్లుబాటు కాలం అభివృద్ధిదారుగా బాధ్యత కలిగిన ప్రాజెక్టు ప్రతిపాదకుని కొన్ని కార్యకలాపాలకు మాత్రమే పరిమితం.

(3) ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లో అనుమతించిన దానికంటే తక్కువ సామర్థ్యంతో నడిపే మైనింగు ప్రాజెక్టుల విషయంలో మరియు సమీక్షా సంఘం అంచనా ప్రకారం ప్రాజెక్టు జీవనకాలంలో గనుల నిల్వలు పూర్తిగా అయిపోకపోతే సమీక్షా సంఘం సూచనల మేరకు ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరైన అదే ఉత్పత్తి సామర్థ్యం మరియు లీజు ప్రాంతానికి ముందస్తు-ఇసి చెల్లుబాటు కాలాన్ని పొడిగించవచ్చు. అయినప్పటికీ ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి యొక్క చెల్లుబాటు కాలం గనుల తవ్వకం లీజు కాలావధిని మించరాదు.

(20) **ప్రాజెక్టు ప్రారంభానంతర ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి పర్యవేక్షణ:-**

(1) ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి అందుబాటులో ఉండే నియంత్రణ మండలి వెబ్ సైట్ వివరాలతో సహా ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరు విషయాన్ని తెలుపుతూ ప్రాజెక్టు ప్రతిపాదకుడు తన సొంత ఖర్చుతో కనీసం రెండు స్థానిక దినపత్రికలలో ప్రముఖంగా ప్రకటించాలి. వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి ప్రతిని సంస్థ వెబ్ సైట్ లో మరియు సంబంధిత ప్రాజెక్టు వద్ద శాశ్వతంగా ఉంచాలి.

(2) నియంత్రణ మండలి ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి ను తన ఆధికారిక పోర్టల్ లో ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

(3) ప్రాజెక్టు ప్రతిపాదకులు ముందస్తు-ఇసి ప్రతులను అనుమతులు మంజూరైన ముప్పై రోజులలోపు దిగువ తెలిపిన అధికారులకు సమర్పించాలి. వాటిని ఆయా అధికారులు స్వీకరించిన నాటినుంచి ముప్పై రోజులపాటు ప్రదర్శించాలి:

(a) జిల్లా మేజిస్ట్రేట్/ జిల్లా కలెక్టరు/ డిప్యూటీ కమిషనరు(లు);

(b) జిల్లా పరిషత్ లేక నగరపాలక సంస్థ లేక పంచాయితీ సమితులు;

(c) జిల్లా పరిశ్రమల కార్యాలయం;

(d) స్థానిక నగర పాలక సంస్థలు(యు ఎల్ బి లు )/సంబంధిత పంచాయతిరాజ్ సంస్థలు/అభివృద్ధి అధికారులు;

(e) సంబంధిత మంత్రిత్వశాఖ ప్రాంతీయ కార్యాలయం; మరియు

(f) సంబంధిత ఎస్ పి సి బి లేక యు టి పి సి సి ల ప్రాంతీయ కార్యాలయం.

(4) ప్రాజెక్టు ప్రతిపాదకుడు వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లో నిర్దేశించిన నిబంధనల యొక్క సమ్మతి నివేదికను గడచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూన్ 30 వ తేదీలోపు ఆధికారిక పోర్టల్ లో ఆన్ లైన్ ద్వారా సమర్పించడం తప్పనిసరి. వార్షిక సమ్మతి నివేదికను ముందస్తు-ఇసి మంజూరైన నాటినుంచి పథక జీవన కాలం ముగిసే వరకు ప్రతి సంవత్సరం సంబంధిత నియంత్రణ మండలికి సమర్పించాలి. అయినప్పటికీ అవసరమని భావిస్తే నియంత్రణ మండలి సమ్మతి నివేదికలను తరచుగా మళ్ళీమళ్ళీ ఎన్నిసార్లైనా అడగవచ్చు.

(5) ఒకవేళ గడచిన ఆర్థిక సంవత్సరం జూన్ 30 వ తేదీ నాటికి వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లోని నిబంధనలకు సంబంధించిన సంబంధిత ఆర్థిక సంవత్సర వార్షిక సమ్మతి నివేదిక సమర్పించడంలో విఫలమైనట్లయితే కేటగిరి 'బి2' ప్రాజెక్టులకు రోజుకు రూ.500/-; మరియు కేటగిరి 'బి1' ప్రాజెక్టులకు రోజుకు రూ. 1000/-; మరియు కేటగిరి 'ఏ' ప్రాజెక్టులకు రోజుకు రూ. 2500/- చొప్పున ఆలస్య రుసుం విధించబడుతుంది. ఒకవేళ వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లో నిర్దేశించిన నియమాలకు సంబంధించిన సమ్మతి నివేదికలను వరుసగా మూడేళ్ళ పాటు సమర్పించకపోతే వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి ముందస్తు సమాచారం లేకుండానే ఉపసంహరించినట్లు భావించబడుతుంది.

(6) ప్రాజెక్టు ప్రతిపాదకుడు సమర్పించే అన్ని సమ్మతి నివేదికలు సంబంధిత నియంత్రణ మండలి వెబ్ సైట్ లో అందుబాటులో ఉండాలి.

(7) తాజా సమ్మతి నివేదికను ప్రాజెక్టు ప్రతిపాదకుని వెబ్ సైట్ లో కూడా ప్రదర్శించాలి.

(8) ముందస్తు-ఇసి లో నిర్దేశించిన కేటగిరి 'ఏ' కు సంబంధించిన నియమాలను మంత్రిత్వశాఖ ప్రాంతీయ కార్యాలయం లేక సి పి సి బి యొక్క ప్రాంతీయ సంచాలక కార్యాలయం పర్యవేక్షించాలి. పర్యవేక్షక నివేదికను తనిఖీ పూర్తైన పదిహేను రోజులలోపల ఆధికారిక వెబ్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలి.

(9) కేటగిరి 'బి1' ప్రాజెక్టులకు ముందస్తు-ఇసి లోను, కేటగిరి 'బి2' ప్రాజెక్టులకు ముందస్తు-ఇపి లో నిర్దేశించిన నియమాలను ఎస్ పి సి బి లేక యు టి పి సి సి పర్యవేక్షించాలి. పర్యవేక్షక నివేదికను తనిఖీ పూర్తైన పదిహేను రోజులలోపల ఆధికారిక వెబ్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలి.

(10) పైన చెప్పిన ఏర్పాట్లు ఉన్నప్పటికీ మంత్రిత్వశాఖ ప్రాంతీయ కార్యాలయాలు, సి పి సి బి ప్రాంతీయ సంచాలకులు, ఎస్ పి సి బి లేక యు టి పి సి సి ద్వారా పర్యవేక్షిస్తున్న మంత్రిత్వ శాఖకు సహాయంగా ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి యొక్క సమ్మతి పర్యవేక్షణ నియమాల నిర్వహణకు జాతీయ స్థాయి కలిగిన ప్రభుత్వ సంస్థలను మంత్రిత్వశాఖ నియమించవచ్చు.

(11) సమీక్ష సంఘం ఆమోదించిన ఇ ఐ ఏ నివేదికలోని ఆధార సమాచారం ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి యొక్క నియమ నిబంధనలతో పాటు మంత్రిత్వశాఖ కాలానుగుణంగా నిర్దేశించే ఇతర అంశాలలో కూడా సమీక్షించాలి.

**21. ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి బదిలీ:-**

(1) నిర్దిష్ట ప్రాజెక్టుకు ప్రాజెక్టు ప్రతిపాదకునికి మంజూరైన వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి దాని చెల్లుబాటు గడువులోపు న్యాయబద్ధంగా మరొకవ్యక్తికి బదిలీ చేయవచ్చు. అయితే అందుకోసం బదిలీ చేసేవారుగానీ బదిలీ చేయించుకొనేవారుగానీ ఫారం-5లో దరఖాస్తు పూర్తిచేసి బదిలీ చేసేవారి లిఖితపూర్వక 'నిరభ్యంతర పత్రాన్ని' జతచేసి బదిలీ చేసినప్పటినుంచి సంవత్సరం లోపుగా నియంత్రణ మండలికి సమర్పించాలి. నియంత్రణ మండలి మునుపు మంజూరు అయిన వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపిలోని అవే నియమ నిబంధనలను, చెల్లుబాటుకాలాన్ని వర్తింపజేస్తూ ముందస్తు - ఇసి లేక ముందస్తు-ఇపి ని బదిలీ చేయవచ్చు. ఇటువంటి సందర్భాలలో సమీక్షా సంఘం ఎటువంటి సూచనలు చేయాల్సిన అవసరంలేదు.

(2) నిర్దిష్ట ప్రాజెక్టుకు మంజూరైన ముందస్తు-ఇసి ని ఇద్దరు లేక అంతకంటే ఎక్కువమంది న్యాయబద్ధ వ్యక్తులకు ప్రాజెక్టు నిర్వహణ నిమిత్తం వర్తించేలా విభజించి, బదిలీ చేయవచ్చు. అయితే అలా ప్రాజెక్టు బదిలీ మరియు అందుకోసం పూర్తిచేసిన ఫారం-5 లోని దరఖాస్తు చేసిన తేదీనుంచి ఒక సంవత్సరం లోపుగా నియంత్రణ మండలికి సమర్పించాలి. రెండు లేదా అంతకంటే ఎక్కువమంది న్యాయబద్ధ వ్యక్తుల మధ్య విభజించే అన్ని ప్రాజెక్టుల గురించిన నిబంధనలను సమీక్షాసంఘం రూపొందిస్తుంది. సమీక్షా సంఘం చేసే సూచనల ఆధారంగా నియంత్రణ మండలి ముందస్తు-ఇసి ని బదిలీ చేస్తుంది.

(3) ప్రాజెక్టు నిర్వహణకోసం రెండు లేక అంతకంటే ఎక్కువమంది న్యాయబద్ధ వ్యక్తులకు మంజూరైన ముందస్తు-ఇసి కి సంబంధించి ఆ ప్రాజెక్టు ప్రాంతాలు పక్కపక్కన ఉన్నట్లయితే వాటి చెల్లుబాటు కాలంలో ఆ పథకాల నిర్వహణను మరొక న్యాయబద్ధ వ్యక్తి ప్రాజెక్టుకు విలీనం లేక బదిలీ చేయవచ్చు. అయితే అటువంటి బదిలీ చేసిన ఒక సంవత్సరంలోపు విలీన కార్యక్రమానికి వర్తించేటట్లు బదిలీ చేసే వ్యక్తి యొక్క లిఖితపూర్వక 'నిరభ్యంతర పత్రం' తో పాటు ఫారం-5 లో బదిలీ చేయించుకొనే వ్యక్తి నియంత్రణ మండలికి దరఖాస్తు చేయాలి. ముందస్తు-ఇసి విలీనం కోసం నిబంధనలు రూపొందించే సమీక్షా సంఘం చేసిన సూచనల మేరకు సంబంధిత నియంత్రణ మండలి ముందస్తు-ఇసి ని బదిలీ చేస్తుంది.

22. **అతిక్రమణ కేసుల నిర్వహణ**:

(1) అతిక్రమణ విచారణ జరిపే అంశాలు:-

(a) ప్రాజెక్టు ప్రతిపాదకుడు తనంతట తానుగా చేసే దరఖాస్తు; లేక

(b) ఏదైనా ప్రభుత్వ సంస్థ చేసే ఫిర్యాదు; లేక

(c) సమీక్షా సంఘం సమీక్షలో గమనించినవి; లేక

(d) నియంత్రణ మండలి దరఖాస్తు ప్రక్రియలో గమనించిన ఏవైనా అంశాలు;

(2) ఒక స్థలంలో నిర్మాణం పూర్తయిన లేదా నిర్వహిస్తున్న ప్రాజెక్టు అమలులో ఉన్న చట్టాల ప్రకారం ఉందా లేక తగిన పర్యావరణ భద్రతలతో పర్యావరణ నిబంధనలు పాటిస్తోందా వంటి విషయాలలో అతిక్రమణలు జరిగాయా అనే దృష్టితో సమీక్షా సంఘం సమీక్షిస్తుంది. ఒకవేళ సమీక్షా సంఘు పరిశీలనలు వ్యతిరేకంగా ఉంటే వివరణ కోరడంతో సహా చట్టంలోని ఇతర చర్యలతో పాటు ప్రాజెక్టు మూసివేతకు ఆదేశించబడు తుంది. ఈ ప్రకటన యొక్క అనుబంధం-XV ను కూడా సంప్రదించవచ్చు.

(3) ఒకవేళ సమీక్షా సంఘం పరిశీలనలు అనుకూలంగా ఉంటే ప్రాజెక్టుకు వర్తించే ప్రమాణ టి ఓ ఆర్ కు అదనంగా జీవావరణ నష్టం, వివరణ ప్రణాళిక మరియు సహజ మరియు సామాజిక వనరుల అభివృద్ధి ప్రణాళికల అంచనా యొక్క తగిన నిర్దిష్ట నియమ నిబంధనలు సూచించబడతాయి.

(4) సి పి సి బి ఎప్పటికప్పుడు జీవావరణ నష్టం యొక్క అంచనా గురించి మార్గదర్శకాలు విడుదల చేస్తుంది.

(5) ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఈ విషయానికి సంబంధించి కాలానుగుణంగా సి పి సి బి మంజూరు చేసిన మార్గదర్శకాలను బట్టి జీవావరణానికి జరిగిన హాని గురించి వివరణ ప్రణాళిక మరియు సహజమైన మరియు సామాజిక వనరుల అభివృద్ధి ప్రణాళికతో సహా ఇ ఐ ఏ నివేదికలో ఒక ప్రత్యేక అధ్యాయంగా ఒక ఏ సి ఓ ద్వారా పర్యావరణ నష్ట అంచనాల నివేదికను తయారుచేయాలి.

(6) జీవావరణ నష్టం నివారణ ప్రణాళిక మరియు సహజమైన మరియు సామాజిక వనరుల అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన సమాచార సేకరణ, విశ్లేషణలను... పర్యావరణ రంగంలో కృషిచేస్తున్న పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 చేత గుర్తించబడిన పర్యావరణ ప్రయోగశాల లేక జాతీయ పరీక్ష మరియు సామర్ధ్య ప్రయోగశాలల గుర్తింపు మండలి చేత గుర్తించబడిన పర్యావరణ ప్రయోగశాల లేక శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధన శిక్షణ మండలి యొక్క ప్రయోగశాల తయారుచేయాలి.

(7) నేరుగా చేసిన దరఖాస్తుల విషయంలో అతిక్రమణల కారణంగా అంచనావేసిన 1.5 రెట్ల పర్యావరణ నష్టం లేక ఆర్థిక లబ్ధి కలిగిన లేక ఏదైనా ప్రభుత్వ మండలి ఫిర్యాదు చేసిన సందర్భంలో రెండు రెట్లు పర్యావరణ నష్ట అంచనా మరియు ఆర్థిక లబ్ధి కలిగిన లేదా సమీక్ష సమయంలో సమీక్షా సంఘం గమనించిన లేక దరఖాస్తు ప్రక్రియ సందర్భంలో నియంత్రణ మండలి గమనించిన వివరణ ప్రణాళిక మరియు సహజమైన మరియు సామాజిక వనరుల అభివృద్ధి ప్రణాళిక కలిగిన ఇ ఎం పి అమలుకోసం పర్యావరణ అనుమతికి ఒక నిబంధనగా సమీక్షా సంఘం నిర్దిష్ట గడువు విధించాలి.
ప్రాజెక్టు ప్రతిపాదకుడు పైన చెప్పిన నియమాన్ని అనుసరించేటట్లు మంత్రిత్వ శాఖ తగిన మార్గదర్శకాలను లేక యంత్రాంగాన్ని నిర్దేశించవచ్చు.

(8) స్వీయ దరఖాస్తు ద్వారా అతిక్రమణ విచారణకు అతిక్రమణ తేదీనుంచి దరఖాస్తు తేదీ వరకు ఉన్న రోజులను లెక్కించి వర్గం 'బి2' ప్రాజెక్టులకు రోజుకు రూ. 1,000/- , వర్గం ' బి1' ప్రాజెక్టులకు రూ.2,000/- మరియు వర్గం ' ఏ' ప్రాజెక్టులకు రూ. 5,000/- చొప్పున ప్రాజెక్టు ప్రతిపాదకుడు దరఖాస్తు సమయంలో చెల్లించాలి.

(9) ఏదైనా ప్రభుత్వ సంస్థ ఫిర్యాదుచేసిన సందర్భంలో గాని లేక సమీక్షా సమయంలో సమీక్షా సంఘం గుర్తించిన సందర్భంలో గాని లేక నియంత్రణ మండలి యొక్క దరఖాస్తు ప్రక్రియలో గాని అతిక్రమణ తేదీ నుంచి దరఖాస్తు తేదీ వరకు ఉన్న రోజులను లెక్కించి వర్గం 'బి2' ప్రాజెక్టులకు రోజుకు రూ.2,000 /- , వర్గం' బి1' ప్రాజెక్టులకు రోజుకు రూ. 4,000/- మరియు వర్గం ' ఏ' ప్రాజెక్టులకు రోజుకు రూ. 10,000/- చొప్పున దరఖాస్తు సమయంలో ప్రాజెక్టు ప్రతిపాదకుడు చెల్లించాలి.

పైన చెప్పిన సబ్-క్లాజ్ (8) మరియు (9) ల నిమిత్తం అతిక్రమణ తేదీ 14 ఏప్రిల్, 2018 (ఎస్. ఓ. 804 (ఇ) తేదీ 14 మార్చి, 2017 ప్రకటన ద్వారా అతిక్రమణ సంగతులకోసం ఉద్దేశించిన సమయ గవాక్ష సమాపన తేదీ మరియు మాననీయ మద్రాసు లోని ఉన్నత న్యాయస్థానం వారి విచారణ అనంతర ఉత్తర్వు 2017 సంవత్సరంలోని డబ్ల్యుపి సంఖ్య 11189 లోని డబ్ల్యు ఎం పి సంఖ్య 3721 మరియు 2018 వ సంవత్సరం లోని ఉత్తర్వు తేదీ 14 మార్చి, 2018 లోని డబ్ల్యు ఎం పి సంఖ్య.3361 మరియు 3362) లేక అతిక్రమణ జరిగిన సంవత్సరపు ఏప్రిల్ 1 వ తేదీ.

(10) ప్రాజెక్టు ప్రతిపాదకుడు విచారణ ప్రణాళిక మరియు సహజమైన మరియు సామాజిక వనరుల అభివృద్ధి ప్రణాళిక యొక్క మరియు వాటికి వర్తించే ఎస్ పి సి బి లేక యు టి పి సి సి తో మరియు సమీక్షా సంఘం సూచించిన పరిమాణీకరణం మరియు దానిని మూడేళ్లలోగా అమలు చేయాలి అనే నియమంతో నియంత్రణ మండలి నిర్ణయించిన మొత్తం సంపదకు సమానమైన బ్యాంకు గ్యారంటీని సమర్పించాలి. అది ఐదేళ్లపాటు చెల్లుబాటు కావాలి.

(11) ప్రాజెక్టు ప్రతిపాదకుడు ఈ ప్రకటనలోని క్లాజ్ 13 లోని సదుపాయాలను అనుసరించి ఇ ఐ ఏ నివేదికను తయారుచేయవచ్చు. మరియు ఈ ప్రకటనలోని క్లాజ్ 14 లోని సదుపాయాలను అనుసరించి ప్రజా సంప్రదింపును నిర్వహించవచ్చు.

(12) ఈ ప్రకటనలోని క్లాజ్ 15లోని సదుపాయాలను అనుసరించి ప్రతిపాదనల సమీక్షను నిర్వహించవచ్చు.

(13) పర్యావరణ అనుమతి మంజూరు కంటే ముందు బ్యాంకు గ్యారంటీ సమర్పించాలి. అది వివరణ ప్రణాళిక మరియు సహజమైన మరియు సామాజిక వనరుల అభివృద్ధి ప్రణాళికలను విజయవంతంగా అమలు చేసిన తరువాత నియంత్రణ మండలి అనుమతి వాటికి వర్తించే ఎస్ పి సి బి లేదా యు టి పి సి సి లేక వర్గం 'ఏ' ప్రాజెక్టు లేక కార్యక్రమాల విషయంలో మంత్రిత్వశాఖ యొక్క ప్రాంతీయ కార్యాలయం సూచన తరువాత మాత్రమే విడుదల అవుతుంది.

(14) తరువాత పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 యొక్క సెక్షన్- 19 ప్రకారం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం లేక కేంద్ర పాలిత ప్రాంత యంత్రాంగం లేక వాటికి వర్తించే ఎస్ పి సి బి లేక యు టి పి సి సి ప్రాజెక్టు ప్రతిపాదకునిపై తగిన చర్యలు తీసుకుంటుంది.

(15) తిరిగి పర్యావరణ అనుమతి మంజూరయ్యే వరకు అతిక్రమణకు సంబంధించిన ప్రాజెక్టు భాగానికి పరిక్రియ లేక స్వాధీన ధ్రువపత్రం అనుమతించబడదు. ఒకవేళ వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి లేకుండా ప్రాజెక్టుకు అనుమతి లేక పరిక్రియ లేక స్వాధీన ధ్రువపత్రం జారీ అయితే అది కేవలం ప్రాథమికమైనదిగా పరిగణించబడుతుంది. అంతేగాక ప్రాజెక్టు అతిక్రమణ నివేదించిన ఆరు నెలల లో దాని గడువు ముగుస్తుంది. ఈ ప్రకటనలోని 14 వ క్లాజ్ యొక్క సబ్-క్లాజ్ (2) ప్రకారం ప్రజా సంప్రదింపు నిర్వహించవలసిన అవసరం లేదు. వాటికి వర్తించే ఇ ఐ ఏ నివేదిక లేక ఇ ఎం పి తో కలిపి ముందస్తు-ఇసి కి దరఖాస్తు చేయని పక్షంలో ప్రజా సంప్రదింపు నిర్వహించవలసిన ప్రాజెక్టుకు ఒక సంవత్సరం కాల పరిమితి.

23. **ఉల్లంఘనల నిర్వహణ :-**

(1) ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి నిబంధనల ఉల్లంఘనల విచారణ, ప్రాజెక్టు ప్రతిపాదకుని స్వీయ నివేదిక లేక ఏదైనా ప్రభుత్వ సంస్థ ఫిర్యాదు లేక సమీక్షా సంఘం సమీక్ష సమయంలో గుర్తింపు లేక దరఖాస్తు ప్రక్రియ సందర్భంలో నియంత్రణ మండలి గుర్తించిన ఏదైనా అంశం ఆధారంగా జరుగుతుంది.

(2) కేటగిరి 'ఏ' ప్రాజెక్టులకు సంబంధించిన ముందస్తు-ఇసి నియమాల యొక్క ఉల్లంఘనలను అందుకోసం కేంద్ర స్థాయిలో మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసే నిపుణుల సంఘానికి సమర్పించబడతాయి.

(3) కేటగిరి 'బి' ప్రాజెక్టులకు సంబంధించిన ముందస్తు-ఇసి నియమాల యొక్క ఉల్లంఘనల ఫిర్యాదులు అందుకోసం రాష్ట్ర స్థాయిలో మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసే నిపుణుల సంఘానికి సమర్పించబడతాయి.

(4) పై విధంగా ఏర్పాటుచేసిన నిపుణుల సంఘం అందుబాటులో లేనిపక్షంలో సంబంధిత సమీక్షా సంఘమే నిపుణుల సంఘంగా వ్యవహరిస్తుంది.

(5) ఫిర్యాదు అందిన ఉల్లంఘనలను నిపుణుల సంఘం సావధానంగా పారదర్శక పద్ధతిలో విచారించాలి. ఆ విచారణకు అవసరమైన వివరణలు అందించడానికి నియంత్రణ మండలి నిర్ణయం మేరకు స్వయంగా ప్రాజెక్టు ప్రతిపాదకుడిని గానీ లేక అధికార ప్రతినిధిని గాని లేక వీడియో కాన్ఫరెన్సు కోసం గానీ ఆహ్వానించాలి.

(6) విచారణ పూర్తయ్యాక ముందస్తు-ఇసి లోని నిబంధనలను పాటించేందుకు ప్రాజెక్టు ప్రతిపాదకుడు కాలానుగుణ ప్రణాళిక తయారు చేయవలసినదిగా సమీక్షా సంఘం సిఫార్సులు చేయాలి. అంతేకాదు ఎస్ పి సి బి లేక యు టి పి సి సి లకు ఈ నియమ పాలన పూచీ నిమిత్తం హామీగా బ్యాంకు లో ఎంతమొత్తం డిపాజిట్ చేయాలో కూడా చెప్పాలి.

(7) కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా అమలు అయ్యాక కేటగిరి 'ఏ' ప్రాజెక్టుల విషయంలో మంత్రిత్వశాఖ ప్రాంతీయ కార్యాలయం లేక సి పి సి బి యొక్క ప్రాంతీయ సంచాలకుడు; కేటగిరి 'బి' ప్రాజెక్టుల విషయంలో ఎస్ పి సి బి లేక యు టి పి సి సి సూచనల ఆధారంగా బ్యాంకు గ్యారంటీ విడుదల అవుతుంది.

24. **జిల్లా సర్వే నివేదిక తయారీ మరియు ఇసుక తవ్వకపు పర్యవేక్షక ప్రక్రియ లేక నదీ గర్భ తవ్వకం మరియు ఇతర చిన్న తరహా ఖనిజాల తవ్వకం, సమూహాల ఏర్పాటు:-**

(1) పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ కాలానుగుణంగా చిన్న తరహా ఖనిజాల తవ్వకం యొక్క జిల్లా సర్వే నివేదిక కోసం నిర్దేశిత ప్రక్రియను జారీచేస్తుంది.

(2) పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ కాలానుగుణంగా పర్యావరణ తనిఖీతో సహా చిన్న తరహా ఖనిజాల తవ్వకాల అమలు, పర్యవేక్షణ కోసం ప్రక్రియను జారీచేస్తుంది.

(3) సమూహాల విషయంలోని ప్రక్రియ కింది విధంగా ఉంటుంది:

(a) 9 సెప్టెంబర్, 2013 వ తేదీన గానీ లేక దాని తర్వాత గానీ మంజూరైన లీజులు లేక క్వారీ లైసెన్సుల మంజూరుకు వర్తించే సజాతీయ ఖనిజ ప్రాంతంలో ఒక లీజు ప్రాంతానికి మరొక లీజు ప్రాంతానికి మధ్య 500 మీటర్ల కంటే తక్కువ పరిధి ఉన్నప్పుడు సమూహం ఏర్పాటుచేయబడుతుంది. అయితే సన్నిహిత ప్రాంతం, రాష్ట్ర ప్రభుత్వ గనులు మరియు భూగర్భ శాఖ కింది చర్యలు తీసుకున్నట్లయితే,-

(i) సమర్థవంతమైన రూపకల్పన మరియు గనుల ప్రణాళిక అమలుకు మరియు వాటికి వర్తించే ఇ ఐ ఏ లేక ఇ ఎం పి కోసం స్థానిక పరిస్థితులను అనుసరించి సమాహారం యొక్క పరిమాణ నిర్వచనం;

(ii) సమూహం కోసం గనుల ప్రణాళిక మరియు వాటికి వర్తించే ఇ ఐ ఏ లేక ఇ ఎం పి తయారీ;

(iii) సమీపంలోని అన్ని సమాహారాలతో కలిపి ప్రాంతీయ గనుల ప్రణాళిక మరియు వాటికి వర్తించే ప్రాంతీయ ఇ ఐ ఏ లేదా ఇ ఎం పి తయారీ; మరియు

(iv) సమాహార అమలు మరియు వాటికి వర్తించే ప్రాంతీయ ఇ ఐ ఏ లేదా ఇ ఎం పి కోసం ముందుగా అనుకొన్న నిష్పత్తిలో ప్రాజెక్టు ప్రతిపాదకుని నుంచి నిధుల సమీకరణ ఏర్పాటు. మూడు లేక అంతకంటే ఎక్కువ సంవత్సరాలకాలం నిర్వహణలో లేని లీజులు మరియు 15 జనవరి, 2016 నాటికి పర్యావరణ అనుమతి లభించిన లీజులు సమాహార ప్రాంత గణన కోసం పరిగణించబడవు. కానీ వాటికి వర్తించే ఇ ఐ ఏ లేక ఇ ఎం పి లో మాత్రం చేర్చబడతాయి.

(b) ఇ ఐ ఏ లేక ఇ ఎం పి యొక్క అమలుకోసం నిధి పెంపునకు జిల్లా ఖనిజనిధిని వినియోగించుకోవచ్చు;

(c) ప్రభావాలన్నింటికీ తెలుసుకోవడానికి మొత్తం సమూహానికి సమూహ ఇ ఐ ఏ లేదా సమూహ ఇ ఎం పి తయారుచేయాలి. ఈ నివేదికలలో సమూహ నిర్వహణ సామర్థ్యం, రవాణా మరియు సంబంధిత అంశాలు, పునరుద్ధరణ మరియు రీచార్జి అంశాలు, సమూహానికి సంబంధించిన భూజల వాతావరణ శాస్త్ర అధ్యయనాలన్నీ ఉండాలి. వాటికి వర్తించే 'సమాహార ఇ ఐ ఏ' లేక 'సమాహార ఇ ఎం పి' లను రాష్ట్ర లేక రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏజెన్సీ లేక సమాహారంలోని ప్రాజెక్టు ప్రతిపాదకుల సమూహం లేక వాటికి వర్తించే ప్రాజెక్టు ప్రతిపాదకుడు తయారుచేయాలి;

(d) మొత్తం సమాహారానికి ఒక ప్రజా సంప్రదింపు ఉంటుంది. దాని తరువాత మాత్రమే సమాహారంకోసం వాటికి వర్తించే తుది 'సమాహార ఇ ఐ ఏ' లేక 'సమాహార ఇ ఎం పి' తయారుచేయబడుతుంది;

(e) ప్రాజెక్టు ప్రతిపాదకుడు ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపికి దరఖాస్తు చేశాక అతనికే జారీ చేయబడుతుంది. లీజు కలిగిన వ్యక్తి వాటికి వర్తించే 'సమాహార-ఇ ఐ ఏ' లేక 'సమాహార ఇ ఎం పి' ను ముందస్తు పర్యావరణ అనుమతి దరఖాస్తుకోసం ఉపయోగించుకోవచ్చు. వాటికి వర్తించే క్షేత్రస్థాయిలో ఏదైనా గుర్తించదగిన మార్పు జరిగితే 'సమాహార ఇ ఐ ఏ' లేక 'సమాహార ఇ ఎం పి' లో ఎప్పటికప్పుడు వాటిని చేర్చాలి;

(f) వాటికి వర్తించే 'సమాహార ఇ ఐ ఏ' లేక 'సమాహార ఇ ఎం పి' వివరాలు ప్రతి సమాహారంలోని ముందస్తు పర్యావరణ అనుమతిలో ప్రతిఫలించాలి. సమాహార ఇ ఐ ఏ లేదా సమాహార ఇ ఎం పిలో వెలువడిన ఉపశమన చర్యలు, అధ్యయనం ముందస్తు-ఇసి లేదా ముందస్తు-ఇపి లో పూర్తిగా ప్రతిఫలించేలా, అవి సమాహారంలోని ప్రతి ప్రాజెక్టు ప్రతిపాదకుడికీ వ్యక్తిగతంగా వర్తించేలా సమీక్షా సంఘం చూడాలి.

25. **నియంత్రణ మండలి మంజూరు చేసిన ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతి పై అప్పీలు**:

(1) జాతీయ హరిత ట్రిబ్యునల్ చట్టం, 2010 యొక్క సెక్షన్ 16లో నిర్దేశించిన ప్రకారం నియంత్రణ మండలి మంజూరు చేసిన వాటికి వర్తించే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి పై అవసరమని భావిస్తే ముప్పై రోజుల లోపల జాతీయ హరిత ట్రిబ్యునల్ లో అప్పీలు చేయవచ్చు.
కానీ అప్పీలుదారు తగిన కారణంతో నిర్దేశిత కాలంలోపు అప్పీలు చేసుకోలేకపోయినట్లు విశ్వసిస్తే జాతీయ హరిత ట్రిబ్యునల్ చట్టం, 2010 యొక్క సెక్షన్ 16 ప్రకారం జాతీయ హరిత ట్రిబ్యునల్ అరవై రోజులు లోపుగా అప్పీలు చేసుకోవడానికి అనుమతించవచ్చు.

**26. ప్రాజెక్టు యొక్క మినహాయింపు**

దిగువ తెలిపిన అంశాలకు ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి అవసరంలేదు:-

(1) వారి సంప్రదాయాలను అనుసరించి మట్టికుండలు, ప్రమిదలు, బొమ్మలు మొదలైనవి చేసే కుమ్మరులు (పోటర్) అందుకోసం భౌతికంగా లేక వ్యక్తిగతంగా తవ్వకాలతో సేకరించే మామూలు మట్టి లేక ఇసుక

(2) నాపరాళ్ళను తయారుచేసే మనుషులు తవ్వే మామూలు మట్టి లేక ఇసుక;

(3) వరదల అనంతరం పొలాలలో పేరుకుపోయే ఇసుక తొలగింపు;

(4) గ్రామ పంచాయితీ ప్రాంతాలలో ఉన్న వనరులనుంచి వ్యక్తిగత అవసరాలకు కానీ గ్రామంలోని సామాజిక కార్యాలకోసంగానీ సేకరించే ఇసుక మరియు మామూలు మట్టి;

(5) గ్రామాలలోని చెరువులు లేక తటాకాల పూడికతీత వంటి సామాజిక కార్యాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాల ద్వారా గ్రామాలలో చేపట్టే రోడ్లు, చెరువులు, కట్టల నిర్మాణం, ఇతర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరియు సామాజిక ప్రయత్నాలు;

(6) రోడ్లు, పైపులైన్లు మొదలైన సుదీర్ఘమైన ప్రాజెక్టులకోసం మామూలు నేల సేకరణ లేక సమకూర్పు లేక అప్పు తీసుకోవటం.

(7) ఆనకట్టలు, జలాశయాలు, అడ్డుకట్టలు, సేతువులు, నది మరియు కాలువల నిర్వహణ వాటిని బాగుజేయడం మరియు ప్రకృతి విపత్తుల నిర్వహణ నిమిత్తం పూడికతీత మరియు తవ్వకం;

(8) ప్రభుత్వ ప్రకటన సంఖ్య జియు/90(16)/ఎంసిఆర్-2189(68)/5-సిహెచ్ హెచ్, 14 ఫిబ్రవరి, 1990 ను అనుసరించి గుజరాత్లోని వంజర మరియు ఓడ్స్ నిర్వహించే సంప్రదాయ వృత్తిగత ఇసుక పని/ మట్టిపని.

(9) ఆటుపోటుల ప్రాంతంలోపల సంప్రదాయ సమాజం చేతులతో సేకరించే సున్నపు చిప్పలు(మృతమైన చిప్పలు), సాలగ్రామశిలలు.

(10) సాగునీరు లేక తాగునీటి కోసం తవ్వే బావులు;

(11) ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి అవసరం లేని భవన నిర్మాణపు పునాదులు;

(12) జిల్లా కలెక్టరు లేక జిల్లా మేజిస్ట్రేట్ లేక ఏదైనా ఇతర అధికారిక మండలి ఉత్తర్వుల మేరకు ప్రకృతి విపత్తు లేక వరద వంటి పరిస్థితులలో కాలువలు, నల్లాలు, మురుగునీటి పారుదల, జల సంబంధమైన వాటికి పడిన గండ్లను పూడ్చడం కోసం తవ్వే మామూలు నేల లేక మట్టి.

(13) గనుల కార్యకలాపం కాదని శాసనాలు లేక నియమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినవి.

(14) సౌర ఫోటో వోల్టిక్ (పివి), విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు మరియు సౌర పార్కుల అభివృద్ధి మొదలైనవి;

(15) వాణిజ్య ఉత్పత్తి కాని ప్రయోగ కొలమానాల కార్యకలాపాలను బట్టి షెడ్యూలులోని జాబితాలో ఉన్న పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమాలు.

(16) అప్పటికే ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి మంజూరైన ప్రాజెక్టుల ప్రాంగణంలో చేపట్టడానికి లేక స్థాపించడానికి ప్రతిపాదించే షెడ్యూలులోని జాబితాలో లేని ప్రాజెక్టులు;

(17) ప్రతిపాదిత పారిశ్రామిక నిర్మాణాలతో కలిపి నియమ నిబంధనలు అనుమతించే మేరకు 16, 18, 24, 25 అనే అంశాలలోని సజాతీయ పరిశ్రమలు కలిగిన గుర్తించబడిన వ్యక్తిగత పారిశ్రామిక ప్రాంతం లోపల లేక నిర్దేశించిన నియమ నిబంధనలను అనుసరించే ( అటువంటి ప్రాంతాలు / సముదాయాలకు పరిశ్రమ జీవనకాల పర్యంతం ముందస్తు-ఇసి యొక్క నియమ నిబంధనలను విధిగా అనుసరించే మరియు ఆ నియమ నిబంధనల ఉల్లంఘనలకు బాధ్యత వహించే న్యాయపరమైన బాధ్యత కలిగిన గుర్తించబడిన నిర్వహణ వ్యవస్థ తప్పక ఉండాలి) నిర్ణీత కార్యకలాపాల పారిశ్రామిక ప్రాంతాలు (సజాతీయం కాకపోయినప్పటికీ)

(18) షెడ్యూలు లోని జాబితాలో ఉన్న కేటగిరి 'ఏ' లేదా 'బి1' లేదా 'బి2' పరిశ్రమలు నిర్మించని 500 హెక్టార్ల ప్రాజెక్టు ప్రాంతంతో కూడిన పారిశ్రామిక ఎస్టేటు.

(19) బొగ్గు మరియు బొగ్గేతర ఖనిజాల అభివృద్ధి;

(20) బొగ్గు క్షేత్రపు మీథేన్ మరియు షెల్ గ్యాస్ తో సహా సముద్రపు తూర్పు మరియు పడమర తీరాల చమురు మరియు సహజవాయువుల అన్వేషణ సర్వేలలో భాగమైన భూకంప సర్వేలు, భౌతిక సర్వే కోసం మునుపు ముందస్తు-ఇసి లేక ముందస్తు-ఇపి నిబంధనలు పొందిన మినహాయింపు ప్రాంతాలు;

(21) 2000 హెక్టార్ల వరకు సాగు పరిధి కలిగిన చిన్న తరహా నీటిపారుదల ప్రాజెక్టులు;

(22) సహాయక ఇంధనం అవసరంలేని వ్యర్థ ఉష్ణ గ్రహణ బాయిలర్లు (డబ్ల్యు హెచ్ ఆర్ బి) ఉపయోగించే ఉష్ణ విద్యుదుత్పత్తి పరిశ్రమలు;

(23) నవీకరణ ప్రక్రియ లేకుండా ముడి ఖనిజాల గానుగ మరియు చిత్రిక(ముడిఖనిజాల సైజింగ్);

(24) సెకండరీ లోహ పరిశ్రమ ఫౌండ్రీ యూనిట్లు, -

(a) విషపూరితం కాని 1,00,000 టన్నుల వరకు వార్షిక సామర్థ్యంతో ఇండక్షన్ కొలిమి లేక విద్యుత్ చాపపు కొలిమి లేక నిమగ్న చాపపు కొలిమి లేక ఇతర వాయు-ఆధారిత కొలుములు మొదలైన కొలుములు ;

(b) విషపూరితం కాని 60,000 టన్నుల వరకు వార్షిక సామర్థ్యంతో గుమ్మటం మరియు ఇతర బొగ్గు లేక బొగ్గు దిమ్మలను ఉపయోగించే కొలుములు;

(c) ప్రమాదకర మరియు ఇతర వ్యర్థ సంబంధ నియమాలు, 2016 ద్వారా నమోదైన పునరుత్పత్తి యూనిట్లు.

(25) స్టాండ్-అలోన్ రీ-రోలింగ్ మిల్లులు,-

(a) 1,00,000 టన్నుల వార్షిక సామర్థ్యంతో లోహ ఉపరితలం శుద్ధి చేసేవి;

(b) 2,00,000 టన్నుల వార్షిక సామర్థ్యంలేని లోహ ఉపరితలం శుద్ధి చేసేవి;

(c) లోహ ఉపరితల శుద్ధి చేయని మరియు తిరిగి వేడి చేయడానికి ఇంధనం అవసరం లేనివి;

(26) ముందస్తు-ఇసి నియమాల ద్వారా మంజూరైన సామర్థ్యానికి లోబడి సాధారణ పోర్ట్ ల్యాండ్ సిమెంటు (ఓ పి సి), పోర్ట్ ల్యాండ్ పోజొలానా సిమెంట్ (పి పి సి), పోర్ట్ ల్యాండ్ స్లాగ్ సిమెంటు (పి ఎస్ సి), మాషనరి సిమెంటు లేక ఏదైనా ఇతర రకం సిమెంటు యొక్క ఉత్పత్తి మిశ్రమంలో మార్పు.

(27) 'కోల్ తార్ పిచ్' యొక్క కరిగింపు కోసం స్వతంత్ర ప్రాజెక్టులు;

(28) సింగల్ సూపర్ ఫాస్ఫేట్ పొడి యొక్క స్టాండ్-అలోన్ కణాంకురం;

(29) పూత లేక ప్రబలీకృత పదార్థంతో పాటు ముందస్తు-ఇసి అనుమతించిన సామర్థ్యాన్ని మించని మొత్తం ఉత్పత్తి తో పాటు బరువుని మించని ఎరువులకు వేప పూత లేక ఎరువుల ప్రబలీకరణం;

(30) పారాఫిన్ మైనపు ప్రక్రియ;

(31) ఓపియం నుంచి ఆల్కలాయిడ్ సేకరణ;

(32) గ్రాన్యూల్స్ లేదా ఫ్లేక్స్ లేదా చిప్స్ నుంచి పాలిమర్ గ్రాన్యూల్స్ లేదా మనుషులు చేసిన ఫైబర్ ఉత్పత్తులు;

(33) ఎల్ ఏ బి నుంచి లీనియర్ ఆల్కలైన్ బెంజీన్ ఆమ్లం(ఎల్ ఏ బి ఎస్ ఏ) తయారీ;

(34) రోజుకు 10 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన నాటు సారా ( ఉదా: మహువాపువ్వు, జీడిమామిడి మొదలైనవాటి ఆధారంగా) యూనిట్లు;

(35) వ్యర్థపు కాగితాలు లేదా సిద్ధంగా ఉన్న గుజ్జును రంగుమార్పు లేదా తెల్ల పరచడం లేదా ఇంకు తీసివేయడం వంటివి చేయకుండా కాగితం లేదా పేపరు బోర్డు తయారీ;

(36) రక్షణ మంత్రిత్వశాఖ లేదా వ్యూహాత్మక యూనిట్ల ఆధ్వర్యంలోని డిపోలు లేదా హ్యాండ్లింగు యూనిట్ల నిర్వహణ సహా ఫ్యూజులు, డిటోనేటర్లు, పేలుడు పదార్థాల తయారీ యూనిట్లు;

(37) వాణిజ్యేతర వాయు నాళికలతో సహా భూగర్భం లేక పునరింధన సౌకర్యంతో పనిలేని మరియు/లేక వాయు మార్గ నియంత్రణ వాయు నాళికలు;

(38) ముందస్తు-ఇసి తో పనిలేని ప్రాజెక్టులకోసం ప్రతిపాదించిన సామాన్య ఉత్పన్న నిర్వహణ పరిశ్రమ( సి ఇ టి పి). ఒకవేళ ఏదైనా ప్రస్తుత లేక ప్రతిపాదిత పైన చెప్పిన సి ఇ టి పి యొక్క సభ్య విభాగాలు ముందస్తు-ఇసి యొక్క నియమాలు అవసరమయ్యే ఉత్పత్తి చేసినా లేదా ఉత్పత్తిని ప్రతిపాదించినా అప్పుడు సి ఇ టి పి కి ముందస్తు-ఇసి అవసరం.

(39) డ్రెడ్జింగ్ నిర్వహణ;

(40) 8(a), 8(b), 9, 10(f), 11(a), 11(b), 20, 24, 25(d) మరియు 27 సంఖ్యల అంశాలకు సంబంధించిన ప్రాజెక్టుల సూక్ష్మ వ్యాపారాలు మరియు 10(f), 24 మరియు 27 సంఖ్యల అంశాలకు సంబంధించిన ప్రాజెక్టుల చిన్న వ్యాపారాలు.

27. **పెండింగు కేసులు మూసివేసే/పరిష్కారమయ్యేవరకు ఇ ఐ ఏ ప్రకటన, 2006 ఆపరేషన్ :-**

(1) ఈ ప్రకటన వెలువడిన నాటికి పెండింగులో ఉన్నవి మరియు రద్దుకు ముందు అనుమతించిన లేక తిరస్కరించిన ముందస్తు-ఇసి కోసం సమర్పించిన దరఖాస్తులు తప్ప ఈ ప్రకటన తుది ప్రచురణ వెలువడిన తేదీ నుంచి ఇ ఐ ఏ ప్రకటన, 2006 మరియు అనంతర సవరణలు రద్దు అవుతాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటనలోని ఏదైనా ఒక అంశానికిగానీ లేక అన్ని అంశాలకుగానీ మినహాయింపునకు అవకాశం ఇవ్వవచ్చు. లేక ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఇరవై నాలుగు నెలలకు మించకుండా 2006 ప్రకటన లోని కొన్నింటి యొక్క లేక అన్నింటి యొక్క అమలును కొనసాగించవచ్చు.

(2) ఈ ప్రకటన తుది ప్రచురణ వెలువడిన తరువాత మంజూరైన అన్ని ముందస్తు-ఇసి లు ఈ ప్రకటన కింద మంజూరైనవిగానే పరిగణించబడతాయి. అంతేకాదు ఒకవేళ ఇంతకుముందు ఇ ఐ ఏ ప్రకటన కింద దరఖాస్తు అందినవి మరియు ప్రాసెస్ చేసినవి లేదా పాక్షికంగా ప్రాసెస్ చేసినవి కూడా ఇదే ప్రకటన కింద మంజూరైనవిగా పరిగణించబడతాయి.

(3) అందుబాటులో ఉన్న సమాచారం లేక ముందస్తు-ఇసి మంజూరు అనంతరం దృష్టికి వచ్చిన పర్యావరణ అంశాల ఆధారంగా అవసరమని భావిస్తే నియంత్రణ మండలి అదనపు నియమాలను విధించవచ్చు.

(ఎఫ్.నెం.2-50/2018-1ఏ.III)

(గీతా మీనన్)

భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి

షెడ్యూలు

(పేరాగ్రాఫ్ 2 మరియు 7 చూడండి)

**వాటికి వర్తించే ముందస్తు పర్యావరణ అనుమతి లేక ముందస్తు పర్యావరణ సమ్మతి అవసరమైన ప్రాజెక్టుల జాబితా**

| అంశం | ప్రాజెక్టు | ప్రవేశ పరిధితో కేటగిరి | | | నియమాలు ఏవైనా ఉంటే ... |
|---|---|---|---|---|---|
| | | ఏ | బి1 | బి2 | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1 | (a)చిన్న తరహా ఖనిజాల తవ్వకం | >100 హెక్టార్లు ఉన్న గనుల తవ్వకాల లీజు ప్రాంతం | >5 హెక్టార్లు మరియు ≤ 100 హెక్టార్లు ఉన్న గనుల తవ్వకాల ప్రాంతం | ≤5 హెక్టార్లు ఉన్న గనుల తవ్వకాల ప్రాంతం | గమనిక:<br>(1)2 హెక్టార్లు మొదలు 5 హెక్టార్ల వరకు ఉన్న చిన్న తరహా గనుల తవ్వకాల ప్రాంతం విషయాన్ని జిల్లా స్థాయి నిపుణుల సమీక్షా సంఘానికి సమర్పించాలి.<br>(2) మైనింగు లీజు ప్రాంతం అంటే సమాహార ప్రాంతంతో కలిపి . |
| | (b)బొగ్గు తో సహా భారీ స్థాయి గనుల తవ్వకం | > 100 హెక్టార్లు ఉన్న గనుల తవ్వకాల లీజు ప్రాంతం | ≤ 100 హెక్టార్లు ఉన్న గనుల తవ్వకాల లీజు ప్రాంతం | గనుల తవ్వకాల కుప్పలు ( సేకరణ లేక కుప్పల నిర్వహణ లేక అధికభారం లేక వ్యర్థ పదార్థం) | |
| 2 | సి బి ఎం మరియు షేల్ గ్యాస్ తో కలిపి సముద్ర తూర్పు | | | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | మరియు పశ్చిమ తీర చమురు & సహజవాయువు | | | | |
| | ఏ)అన్వేషణ | --- | --- | అన్ని ప్రాజెక్టులు | |
| | బి)మౌలిక సౌకర్యాలతో కలిపి. ఉదా: సహజ వాయు సేకరణ లేదా సేకరించే స్టేషను, త్వరిత ఉత్పత్తి వ్యవస్థలు, పైపు లైన్లు మొదలైనవి. | అన్ని ప్రాజెక్టులు | --- | --- | |
| 3 | నదీలోయ | >75 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి; | $\leq$ 75 మెగావాట్లు >25 మెగావాట్లు జల విద్యుచ్ఛక్తి | 25 మెగావాట్ల వరకు జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి. | **గమనిక:** ఒకటి కంటే ఎక్కువ రాష్ట్ర లేక కేంద్ర పాలిత ప్రాంతాలలో విస్తరించిన కేటగిరి'బి1' కి చెందిన |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | ఉత్పత్తి. | | నదీలోయ ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో సమీక్షించబడతాయి. |
| 4 | నీటి పారుదల | ≥50,000 హెక్టార్ల వ్యవసాయ అనుమతి ప్రాంతం. | ≥10,000 హెక్టార్లు మరియు <50,000 హెక్టార్ల వ్యవసాయ అనుమతి ప్రాంతం. | >2000 హెక్టార్లు మరియు <10,000 హెక్టార్ల వ్యవసాయ అనుమతి ప్రాంతం. | |
| 5 | థర్మల్ విద్యుత్ | ≥500 మెగావాట్లు (బొగ్గు/లిగ్నైటు / నాఫ్తా & సహజవాయు ఆధారితం);<br><br>≥100 మెగావాట్లు ( అన్ని ఇతర ఇంధనాలు). | ≥5 మెగావాట్లు మరియు < 500 మెగావాట్లు (బొగ్గు/లిగ్నైటు / నాఫ్తా & సహజవాయు ఆధారితం);<br><br>≥ 5 మెగావాట్లు మరియు < 100 మెగావాట్లు ( బయోమాస్ తప్ప అన్ని ఇతర ఇంధనాలు మరియు నగర పాలక సంస్థ అనపాయకర | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | వ్యర్థ పదార్థాలు);<br><br>>15 మెగావాట్లు మరియు <100 మెగావాట్లు (నగరపాలక సంస్థ అనపాయకర వ్యర్థాలు/ఇంధనంగా బయోమాస్). | ≥5 మెగావాట్లు మరియు ≤15 మెగావాట్లు బయోమాస్ లేక బొగ్గు, లిగ్నైట్, 15% వరకు పెట్రోలియం వంటి సహాయక ఇంధనాలను ఉపయోగించి అనపాయకర నగర పాలక సంస్థ వ్యర్థ పదార్థాలు. | |

| అంశం | ప్రాజెక్టు | ప్రవేశ పరిమితి తో కేటగిరి | | | ఏవైనా నిబంధనలు ఉంటే... |
|---|---|---|---|---|---|
| | | ఏ | బి1 | బి2 | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 6 | అణు విద్యుత్ లేక అణు ఇంధన ప్రక్రియ | అన్ని ప్రాజెక్టులు | --- | --- | |
| 7 | బొగ్గు శుద్ధి కర్మాగారం | బొగ్గు ద్వారా సంవత్సరానికి మొత్తం ≥1 మిలియన్ టన్నులు | బొగ్గు ద్వారా సంవత్సరానికి మొత్తం <1 మిలియన్ టన్నులు | --- | **గమనిక:** ఒకవేళ బొగ్గు శుద్ధి కర్మాగారం కూడా తవ్వకపు లీజు ప్రాంతంలో ఉన్నట్లయితే ఆ ప్రతిపాదన తవ్వకపు ప్రతిపాదనతో పాటుగా సమీక్షించ బడుతుంది. |
| 8 | (ఏ)భౌతిక మరియు భౌతిక రసాయన ప్రక్రియలు కలిగిన ఖనిజం విలువను పెంచే శుద్ధీకరణ | --- | అన్ని ప్రాజెక్టులు | చిన్న మరియు మధ్య తరహా వాణిజ్య సంస్థలు | **గమనిక:** ఒకవేళ ఖనిజం విలువను పెంచే శుద్ధీకరణ గనుల తవ్వకపు ప్రాంతం లోపల ఉన్నట్లయితే ఆ ప్రతిపాదన గనుల తవ్వకపు ప్రతిపాదనతో పాటు సమీక్షించబడుతుంది |
| | బి)ముడి పదార్థం /మిశ్రమాల రసాయనిక ప్రక్రియ | వాటి ద్వారా సంవత్సరానికి ≥1.0 మిలియన్ టన్నులు | వాటిద్వారా సంవత్సరానికి <1.0 మిలియన్ టన్నులు. | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 9 | చిన్న పరిశ్రమలు లేక అవిభక్త పరిశ్రమలు | --- | అన్ని ప్రాజెక్టులు | చిన్న మరియు మధ్య తరహా వాణిజ్య సంస్థలు. | |
| 10 | లోహ శాస్త్ర పరిశ్రమలు (ఫెర్రస్ & నాన్-ఫెర్రస్) | | | | |
| | (ఏ)సమీకృత ఉక్కు పరిశ్రమలు | > 1 మిలియన్ టన్ను వార్షిక ముడి ఉక్కు | ≤1 మిలియన్ టన్ను వార్షిక ముడి ఉక్కు | --- | |
| | (బి)మృదు ఇనుప పరిశ్రమలు | >0.5 మిలియన్ టన్ను సంవత్సరానికి. | ≤0.5 మిలియన్ టన్ను సంవత్సరానికి | --- | |
| | (సి)నాన్-ఫెర్రస్ ధాతువునుంచి లోహసేకరణ మరియు నగిషీ | అన్ని ప్రాజెక్టులు | --- | --- | |
| | (డి) ఫెర్రో ఎల్లాయ్ పరిశ్రమలు | >1.5 లక్షల టన్నులు సంవత్సరానికి | ≤1.5 లక్షల టన్నులు సంవత్సరానికి | --- | |
| | (ఇ) సెకండరీ లోహ పరిశ్రమ(విష లోహాలు) | ≥20,000 టన్నులు సంవత్సరానికి | <20,000 టన్నులు సంవత్సరానికి | --- | |

| అంశం | ప్రాజెక్టు | ప్రవేశ పరిధి కేటగిరి | | | నిబంధనలు ఏవైనా ఉంటే... |
|---|---|---|---|---|---|
| | | ఏ | బి1 | బి2 | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | (ఎఫ్) సెకండరీ లోహ పరిశ్రమ(విషపూరితం కాని లోహాలు) | --- | (i)1,50,000 టన్నుల కంటే ఎక్కువ వార్షిక సామర్థ్యం కలిగిన ప్రేరేపణ కొలుములు లేక విద్యుత్ చాప కొలుములు లేక మగ్న చాప కొలుములు లేక ఇతర సహజ వాయు ఆధారిత కొలుములు ఉపయోగించే ఫౌండ్రీలు.<br><br>(ii)1,00,000 టన్నుల కంటే ఎక్కువ వార్షిక సామర్థ్యం | (i) 1,00,000 నుంచి 1,50,000 టన్నుల వరకు వార్షిక సామర్థ్యం కలిగిన ప్రేరేపణ కొలుములు లేక విద్యుత్ చాప కొలుములు లేక మగ్న చాప కొలుములు లేక ఇతర సహజ వాయు ఆధారిత కొలుములు ఉపయోగించే ఫౌండ్రీలు.<br><br>(ii)60,000 టన్నుల నుంచి 1,00,000 టన్నుల వరకు వార్షిక సామర్థ్యం కలిగిన గుమ్మటం మరియు ఇతర కొలుములు ఉపయోగించే ఫౌండ్రీలు.<br><br>(iii)1,00,000 టన్నుల | |

| | | | | | |
|---|---|---|---|---|---|
